రామవిలాసము

(నాల్గవముద్రణము)

19289
15.11.67

గ్రంథకర్త:

ఏనుగు లక్ష్మణకవి.

Y. Thammi Raju
10-4-40

ప్రకాశకులు

శ్రీవత్సవాయి రాయజగపతివర్మ

రాజమండ్రి:

లక్ష్మీప్రింటింగువర్క్సునఁ

ముద్రింపఁబడియె.

1934

కాపీరైటు]

[వెల 0—12—0

నాల్గవ ముద్రణ పీఠిక

ఈమహాకవి విరచితగ్రంథరాజమును నాల్గవసారి ముద్రించుటకు కారకులు నామిత్రులగు శ్రీరావుబహాదరు గొట్టుముక్కల జగన్నాథరాజుగారు. బి. యె. బి. యల్. యం. యల్. సి. అందులెజిస్లేటువు కవున్సిలు ఉపాధ్యక్షులు. వీరు విశాఖపట్నము జిల్లాబోర్డుకు ప్రెసిడెంటుగనుండి అనేకవిధముల నాకీగ్రంథ ప్రచురణ సందర్భములో తోడ్పడినందులకు వీరికి నే నెంతయు కృతజ్ఞుఁడనై యుండువాఁడను.

ఇప్పటి కీ నాల్గవముద్రణము మూఁడవ ముద్రణము ననుసరించియే తొందరగచేయఁ బడినది. భగవదనుగ్రహమున్నచో అయిదవముద్రణము కృత్యాదిగా గాక సంపూర్ణముగముద్రించి ఆంధ్రలోకమునకు సమర్పించు కొందును.

ఇట్లు,

12-8-34
పెద్దాపురం

వ. రా. జగపతివర్మ,
గ్రంథప్రకాశకుఁడు.

శ్రీ ర స్తు.

రా మ వి లా స ము.

ప్రథమాశ్వాసము.

శ్రీరాధాకుచమండలీకలితకాశ్మీరంబుచే గౌస్తుభో
దారాత్మీయభుజాంతరస్థలికి శోభావాప్తి రెట్టించు శృం
గారోదారుడు కృష్ణదేవుడు త్రిలోకస్వామి రక్షించు ల
క్ష్మీరమ్యాత్మనివత్సవాయకులజున్ శ్రీగోపధాత్రీశ్వరున్.

సీ. తరులతార్పితసుమాస్తరణసంఛన్నబృం
దావనాంతర భూమిపావనములు
కాళీయఫణరత్న కాంతిరంజితనాట్య
శింజాన మంజీర మంజులములు
అరుణశారద సూర్యకిరణబోధితసార
సోదరసోదరద్యుతి పదములు
కమనీయ రాధికాకరసవ్యపల్లవ
లలితసంవాహనలాలితములు

వాణిమానససుందర మందిరములు
బంకజాంకుశకులిశ రేఖాంకితములు
కృష్ణదేవుని మృదుపాదకిసలయములు
శాశ్వతైశ్వర్యములు కృతి స్వామికొసగు.

చ. మగనియురంబు మందిరము మన్మథకాంచనగర్భులాత్మజ
ల్నిగమములెల్లఁబాఠకులు నిర్జరకాంతలు దాసికాతను
ల్దగుచెలి శైలరాజసుత తండ్రి సుధార్ణవుఁ డేపురంధ్రిక
జగములతల్లి గోపనృపసద్మమున న్వసియించు గావుతన్.

చ. కనకనగంబువాసుకియుఁగంజదళాక్షుడుచాపమున్గుణం
బును విశిఖంబుగా దిపురముల్గనదోర్బలయుక్తి మీఱ గె
ల్చినవెరజోదు వైభవవిశేషజయాభ్యుదయాదినిత్యశో
భనములొసంగు గోపనరపాలకమౌళికిఁ బుణ్యశాలికిన్.

ఉ. అంబికచేత నంబుజభవాదివర్వకదంబ పూజ్యపా
దాంబుజచేత నైందవకళాంకితసుందరమౌళిచేతఁబు
ష్పాంబకజీవనప్రదమహౌషధిచే గిరికన్యచేతనీ
లాంబుదవేణిచేత విజయంబుఁగృతీశుడు గాంచుగావుతన్

ఉ. భారతిచెక్కుటద్దములపై మకరీమయపత్రిరేఖలిం
పారలిఖించు నత్తరిజిరాయువు వ్రాయుము భక్తకోటికిఁ
బారయ వేడినం దనప్రియాభిమతంబున గాత్మమెచ్చిన
వ్వారిజగర్భుడిచ్చు నిరవద్యచిరాయువుగోప శౌరికిన్.

ఉ. వాణికిమంజువాణికి సువారిజపుస్తకకీరవల్లకీ
పాణికి చక్రినీలరుచిభాసురవేణికి రాజహంసకున్
బాణికి వేదవేద్యపదకంజయుగప్రణతిప్రవీణ గీ
ర్వాణికి బద్మసంభవునిరాణికి భక్తినమస్కరించెదన్.

సీ. వాణీశ ముఖ్యగీర్వాణులెవ్వాని బూ
జించి కాంచిరభీష్టసిద్ధి మున్న
గండస్రవద్దాన గంధసంపద నెవ్వ
డిందిందిరములకు విందుసేయు
మధురామృతస్రవామ్లానప్రసూనంబు
ఘనత నెవ్వఁడు మస్తకమున దాల్చు
దూర్వార్పణమున బొందుగ మెచ్చి సురగవి
గతి కామితార్థముల్బ్రితుకు నెవ్వ
డతఁడు జగజెట్టిముక్కంటి యనుఁగుపట్టి
దాసులకు గల్పతరువు విద్యలకు గురువు
సుగుణమణి భూమి యేనుగుమొగముసామి
మము గృతార్థులఁ గావించి మనుచుఁ గాత.

ఉ. సంకుచితారవిందపుట సంగతలక్ష్మి నిదోషఁ దెచ్చి ని
శ్శంకకళాహార సజ్జనవిలాలగృహంబుల నిల్పుబుద్ధిచే
బంకజకోశముల్కిరణపఙ్క్తులచే వికసింపఁజేయు న
ప్పంకజమిత్రు లేదినటి పాతఃపవిత్రచరిత్రుఁ గొల్చెదన్.

క. శాంతున్ సురతరుమూల ని
శాంతున్ గపియూథ వనవసంతున్ సదయ
స్వాంతున్ బలవంతున్ మతి
మంతు హనూమంతు నెంతు మదిని భజింతున్.

క. ఆదిమకవి నెంతు శుభా
పాదిమధుక్షీరమధుర ఫణితిని నమృతా

స్వాద్విమనస్కుని దురిత
చ్ఛేదిమహాకావ్యకరుని శ్రీవాల్మీకిన్.

క. ఘోరతమోహారి మహా
భారతకృతిభాస్వదుదయపర్వతమాలిన్
సారతపోనిధి దలతును
సారతతిశ్యామకాయు సాత్యవతేయున్.

ఉ. సారసగర్భ సన్నిభుల సత్కవులన్వినుతింతు భారతీ
పూరుషమూర్తులన్ భువనపూరిత గీర్తులఁ గాళిదాసునిన్
భారవిహీరుజోరు శివభద్రుని బాణు మయూరుమాఘుని
న్బేరువహించునున్నతుల బిల్హణమల్హణశంకరాదులన్.

ఉ. ఇవ్వసుధన్ విచిత్రగతినేర్పడి రాంధ్రకవిత్వసృష్టికిన్
మువ్వురు బ్రహ్మలంచుబుధముఖ్యులనందగువారిగోల్చెదన్
నివ్వటిలంగనన్నయ మనీషివతంసుని నెఱ్ఱప్రగ్గడన్
జవ్వపుకీర్తులంబరగు మాన్యుని దిక్కనసోమయాజునిన్.

సీ. వర్ణింతు వేములవాడ భీమకవీంద్రుఁ
బ్రణుతింతు శ్రీనాథభట్టవరాళి
భజియింతు శ్రీరామభద్రుని బింగళి
సూరనామాత్యుఁ బ్రస్తుతియొనర్తు
సోమునిఁ దలఁతు భాసురభక్తి వెలయభా
స్కరునకునంజలి సంఘటింతుఁ
బ[illegible]మాఱునెంతు బిల్లలమఱ్ఱి వీరేశు
ముక్కుతిమ్మయకు గేల్మోడ్పులిడుదు

దిట్టకవి విశ్వనాథు బ్రార్థించి కొల్తు
నతని నందనుడగు వెంకటాద్రికవికి
వాక్యపూజలు గావింతు వక్కలంక
వీరభద్రుని గావింతు గౌరవమున.

గీ. ఫణికులాధీశ భాషిత భవ్యభాష్య
ఫక్కిగా భావనిర్ణయ ప్రౌఢమతిని
ధన్యు నాకరపల్లి కోదండరాము
సద్గురుస్వామి నతిశాంతు మదిభజింతు.

ఉ. శ్రీతనుజాతసుందరు నశేష మునీషి మనీషితార్థసం
ధాతను శ్రీనికేతను విధాతను బోలిన మేటిసూరిసం
ఘాతనుత ప్రబంధచయకర్తను గీతరహస్య వేదమా
తాతను లక్ష్మణార్యుని ముదంబున నెంతు విభాత్రయాతనున్.

గీ. పార్థివేశ్వర పూజాకృతార్థు సకల
పార్థివాస్థానపూజితు భాగ్యవంతు
సరసకవితాప్రవీణు మజ్జనకు దలతు
దివ్యభారతి యేనుగ తిమ్మకవిని.

చ. ఎలమి ఘటించుమూఢులకు నెచ్చటనైన నిరీక్షచేసినన్
నెలకొనవర్థగౌరవము నింపగ జాలదు మేలుసేయలే
దిలగుకవిప్రణీత కృతి కృత్రిమ రత్నము రీతి నేతఱిన్
వెలవెలబోవుదానికి వివేకధురీణులు సమ్మతింతురే.

గీ. ఈప్రకారంబుచేత నభీష్టదేవ
తాభివాదనవిధియు మహాకవీంద్ర

సంస్తుతియు గురుపాదాంబుజాతవంద
నమును మఱియును గుకవినిందయును జేసి.

వ. ప్రాచేతసమహాకవిప్రణీతరామాయణ రమ్యకథానుసారి యు సకలకలుషాపహారియు, రుచిరభావరసాలంకార వికా సంబును నగు రామవిలాసంబను ప్రబంధంబు నిర్మింప నుద్యోగించి యీసరసకృతికి నుత్తమనాయకుం డేసుకృ తిలభించునో యని వితర్కించు సమయంబున.

సీ. ఏరాజహృత్పద్మ మిందిరాసుందరీ
ప్రాణభర్తకు గేళీభవనమయ్యె
నేవదాన్యునిదాన మిలఁ బుత్త్రిశిబి మేఘ
కల్పభూజాదులగణన మాన్చె
నేధీరుసితకీర్తి యిందుచందనకుంద
మందారతారలఁ గ్రిందు జేయు
నేధన్యుసౌందర్య మిక్షుకోదండునై
మఘవనంతాదుల సౌరుఁగేరు
నతఁడు రాజాధిరాజసభాంతరాళ
నూదిమణివర్ణితాద్భుతసుగుణశాలి
వైరితిమిరాపహారి తీవ్రప్రతాప
హేళి శ్రీవత్సవయగోప నృపతిమౌళి.

వ. మఱియు నిందిరాసుందరీ ముకుంద చరణారవింద ధ్యానమకరంద నిష్యందరసకందళితానందసందోహ నిష్పంద

హృదయమిళిందుండును, మందహాసచంద్రికా సుందరవదనేం
దుండును నిందుధరశతానందసుందరీ కుంభచందన మందాకినీ
పురందరగజమందార బృందారకాహార నీహారహార హీరాతి
విశదయశస్తుందిల దిక్కుంజరుండును ధీరతావధీరిత మందరుండు
ను భండనోద్దండ చండరిపువిపుల మండలాధిప ప్రాణసమీర
ణోపహార సంప్రీణితనిజభుజాదండమండలాగ్రకుండలీశ్వరుండు
ను శాశ్వతైశ్వర్యమహేశ్వరుండును వితతవితరణవిభవవి
భ్రమవినిర్ధూత జీమూతసిత మహామహోదధి దధీచివిబుధ
నైచికీఖేచర ప్రముఖవిశ్రాణన ప్రవీణ్యుండును మానధనా
గ్రగణ్యుండును సురనదీతుల్య తుల్యభాగాతీర భాగాభరణ
వల్మీకగిరిక్షేత్ర రాజాధ్యక్ష లక్ష్మీనరసింహదేవ సేవామహో
త్సవారాధన సమాసాదితచ్ఛత్ర చామరసుఖాసనాది రాజ
లక్షణ సంపన్నుండును మహాకవిప్రసన్నుండును త్రిభువనరా
యరాహుత్తకంఠీరవుండును బరపక్షభైరవుండును గడుగుర్గరా
య చిహ్నాలంకారుండును స్వామిద్రోహరగండబిరుద మహో
దారుండును నవబిరుదరాజకుమార వేశ్యాభుజంగుండునుగురు
చరణారవింద ధ్యాన పరిశుద్ధాంతరంగుండును భేషిణీమానుమం
తుండను బిరుదరాజభయంకరలాంఛన శ్రీమంతుండును బ్రత్య
బ్దకళ్యాణ ప్రతిదినకారిత షోడశోపచార పూజాసంతోషిత
ప్రసాదసదనవదన మదనగోపాల కరుణాకటాక్ష ప్రసారసంవర్ధ
మానపూజ్య సామ్రాజ్య లక్ష్మీవిలాస విశాలుండును బరమ

న్నైదుర్గవిభాళుండును శ్రీమద్వసిష్ఠగోత్రపవిత్రుండును సింహాద్రిరాజపుత్రుండును నిజాశ్రితజనకుముదసముదయపూర్ణిమాచంద్రుండునునగు శ్రీవత్సవాయ గోపరాజేంద్రుండు మహీసుపర్వాశీర్వాద మహిమాభివర్ధిత మహావైభవంబు గాంచి సమానులలో నుత్తమశ్లోకుండై ప్రకాశించుచునొక్కనాఁడు.

శా. వేదాంతాది సమస్తశాస్త్రనిపుణుల్ విద్వజ్జనుల్ గావ్యవి
ద్యాదక్షుల్కవిశేఖరుల్ సచివులున్ దైవజ్ఞులున్ సత్కథా
వేదుల్ రాజులు గాయకుల్ ప్రియసఖుల్ వీరుల్ హితుల్ వార
కాంతాదుల్గొల్వఁగఁగొల్వుకూటముననధ్యాసీనుఁడై వేడుకన్.

వ. ధర్మరహస్యవిశేషంబు లాకర్ణించుచున్నయెడ మనీషిముఖ్యులిట్లనిరి.

గీ. ధార్మికులలోనఁ గృతిపతి ధన్యుఁడతని
కీర్తిగంగ తెఱంగున క్రీడసేయు
ముజ్జగంబుల తరుసరోముఖ్యవివిధ
సంతతులకంటెఁ గృతిమహాశాశ్వతంబు.

క. గండితెగి చెరువుపాడగు
ఖండింపనశించు వనము ఘనవృష్టిమరు
త్తాండవముల గుడిగూలు న
ఖండితమై కావ్యమమరుఁ గలకాలంబున్.

వ. మఱియు సకలకలుష నివారణంబును, శుభవిభవకారణంబునునగు కృతిరూపసంతానంబునంబోలె సర్వాభీష్ట

ఫలావాప్తినిదానంబగు నది భవద్వంశపుణ్యవంతులకు సులభంబగు ననియిట్లుబోధాంబుధులైన బుధులుపదేశించినవిని తథావిధ భవ్యకావ్యాధిపత్యసంపాదన కుతూహలాధీనమానసంబున.

సీ. సురుచిరాపస్తంబసూత్రవాధూలస
 గోత్రసద్వినయాదిగుణసమేతు
 నేనుగలచ్చకవీంద్రుని పౌత్రుని
 శ్రీమాచిరాజు నృసింహమంత్రి
 దౌహిత్రుభూవరాస్థానపూజ్యుని దిమ్మ
 మంత్రికిఁ జేరమాంబకు సుపుత్రు
 ధన్యుననంతాభిధానసోదరు వీర
 భద్రునకగ్రజు భాగ్యవంతు
 లలితకవితాకళాధుర్యు లక్ష్మణార్య
 నన్నుఁబిలుపించి యుచితాసనమునునుంచి
 చాలకరుణించి తనముఖాబ్జమున మంద
 హాసమమరంగ నిట్లని యానతిచ్చె.

సీ. సృజియించినాడవు సేతురామేశ్వర
 మహిమంబు పాండిత్య మహిమమెఱయ
 గల్పించినాడవు ఘనులెన్న జాహ్నవీ
 మాహాత్మ్య కృతిసుధామధురఫణితి
 నిర్మించినాడవు నిర్జరభాషచే
 శతకంబుభాస్కర స్వామికెలమి

రచియించినాడవు రుచిరంబుగా సుభా
షితరత్నమాలిక శివుని పేర
రమ్యవిశ్వేశ్వరోదాహరణనృసింహ
దండకాదిస్తుతి బ్రబంధములగూర్చి
సభలలో నుత్తమఖ్యాతి నమరినావు
లలితగుణధుర్య యేసుగ లక్ష్మణార్య.

గీ. వారిజాసన వారీముఖారవింద
సార సౌరభఘనఘనసారసాంద్ర
వీటికాబంధుర సుగంధ విభవమధుర
లలితవాగ్ధుర్య యేసుగ లక్ష్మణార్య.

గీ. ధీరులునుతింపనిప్పుడు మీరు సేయు
భాసురంబగు రామవిలాసకావ్య
మంకితము సేయు మాపేరననఘశీల
ధరణినాచంద్రతారక స్థిరముగాఁగ.

క. అని యానతిచ్చి వాహన
కనకాంబర రత్నఖచిత కంకణహారా
ద్యనుపమ భూషణచందన
ఘనసార వరిచురవీటికలు దయనొసంగెన్.

వ. ఇట్లు సత్కారంబుఁ జేసినం జేకొని సంతసిల్లియంత
రంగంబున—

క. దేవాంశభవుఁడు గోపమ
హీవల్లభుఁ డస్మదీయకృతికన్యకు సు
శ్రీవర్ధిల బతియగునటె
భావించిన సింతకన్న భాగ్యముఁ గలదే.

క. భాసురమగు కనకమునకు
వాసనవలె గోపరాజవర్యుఁడు రసికా
గ్రేసరుఁ డధినాయకుఁడై
భాసిల్లెమదీయకృతికి ప్రాజ్ఞులు మెచ్చన్.

వ. అని కందళితానందహృదయుండనై భోజనందనానందనపదారవిందవందన కృతార్థశీలుండగు శ్రీవత్సనాయగోపాలునకు నిరంతరాభ్యుదయాభివృద్ధికరంబుగా దదీయవంశావతారం బభివర్ణించెద.

సీ. శ్రీవిష్ణునాభి రాజీవమధ్యంబునఁ
బ్రభవించె విశ్వనిర్మాతధాత
యంభోజభవునకు సంభవించె మరీచి
యతనికిఁ గశ్యపుఁ డవతరించెఁ
గశ్యపబ్రహ్మకుఁ గలిగె బ్రహ్మాండదీ
పకుఁడు తరణియీమూర్తి భాస్కరుండు
వనజమిత్రునకు వైవస్వతుండుదయించె
ఘనుఁడు వైవస్వత మనువుఁ గాంచె
దత్తు నిక్ష్వాకునృపుని దద్వంశమునను
దగఁ గకుత్స్థుండు రఘువును దశరథుండు

జనన్మమొందిరి యాదశస్యందనునకు
రాముడుజనించె త్రిభువనరక్షకుండు.

వ. ఏతాదృశ మహాపురుషభూషితంబైన సూర్యాన్వయంబుసాగివంశ మనంగ్రగణ్యంబుగం బ్రసిద్ధంబయ్యె. అందుసంభవించి.

గీ. పవ్యాజాతీరమునకు భూషణమనంగ
సిరులకిరవగు గుడిమెట్ట పురముదనకు
రాజధానిగ సత్కళాభోజరాజు
సాగిపోత క్షమాభర్త జగతియేలె.

క. ఆసాగి పోతనృపతికి
భూసురరక్షకుడు మదరిపుత్రాసదబా
హాసత్త్వుడు నరసింహాఖ్యుడు
భాస్కరతేజుడు జనించి ప్రజలన్ప్రోచెన్.

ఉ. ఆనరసింహ భూపతికి పార్వతి యామవతీశతుల్యతే
జోనిధులశ్వినీతనయ సుందరులిద్దఱు గల్గిరాత్మజుల్
భూసురకీర్తియా మనుమపోత మహీతలనాథ చంద్రుడున్
మానధనాగ్రగణ్యుఁడగుమాచనృపాలుడు వంశవర్ధనుల్.

మ. స్థిరభక్తిన్గుడిమెట్టలోపల బ్రతిష్ఠించెన్నృపాసింధుబం
ధురసౌధంబునవిశ్వనాథుబరమాత్మున్ రాజనారాయణున్
సురవంద్యున్ బెజవాడయందునిలిపెన్ సుశ్లోకధర్మైకత
త్పరశీలుండగుమన్మపోతనృపుఁడే తన్మాత్రుఁడేమెన్నగన్

క. మాచనృపాలుఁడు సకలధ
రాచక్రభరంబు బూని రాజులరాజై
శ్రీచిత్తేశుని కృపచే
నాచంద్రస్థిరయశస్కుఁడై నుతికెక్కెన్.

క. బంగారు పాదుకలుదొడు
గంగా నెడలేదు మాచ ఘనుపాదంబుల్
సంగర రంగజితాహిత
పుంగవశీర్షముల నెల్లపుడు రాజిల్లున్.

క. ఆమాచనృపతిసుతుఁడు మ
హామహుఁ డెఱపోతసఘుమాధీశ్వరుఁడా
శ్రీమంతుసుతులు జగదభి
రాములు శ్రీతెలుగురాయ రామనరేంద్రుల్.

సీ. ఆరామ రాజేంద్రు డాజిరంగంబున
వైరిరాజులగెల్చి వారిచేత
మదగజకంభాణ మాణిక్యగాణిక్య
కనకాంబరము లుపాయనములందె
యాచకశ్రేణుల కభిమతార్థములిచ్చి
బ్రజలసంరక్షించె భరతునట్ల
తగవత్సవాయాఖ్య నగరంబునిజనివా
నముజేసె నదికారణముగ సాగి

గీ. పరమకల్యాణి నాగభూపాలురాణి
యమితగుణముల కుప్పమాదప్పగనియె
ధీరురణరంగవీరుని దిప్పనృపుని
నతఁడు ధర్మక్రమంబున నవనియేలె.

కం. అమ్మానవేంద్రమానిని
యమ్మప్పకు సింగభూవరాగ్రణిపుట్టెను
నెమ్మిని రెండవ పతియగు
ముమ్మప్పకు జగ్గరాజముఖ్యుఁడుఁ గలిగెన్.

వ. ఇందుఁ గృతిపతివర్ణనానుగుణముగా నున్న సింగమనుజేంద్రునకుఁ బ్రియానుజుండైన జగ్గరాజుసంతతి క్రమంబు వర్ణించెద.

గీ. వత్సవాయతిప్ప వసుమతీశక్షీర
జలధిచంద్రుఁడైన జగ్గనృపతి
యెల్లమాంబయందు నింద్రాదిదిక్పాల
సములసుతులఁగాంచె సాధుహితుల.

సీ. హరిదశ్వనిభతేజుఁడైన రాయపరాజు
గుణరత్ననిధి పెదకొండనృపతి
గురుపూజకుఁడు పుట్టకొండ భూపాలుండు
శ్రీరామతుల్యుఁడు వీరశౌరి
విజయోన్నతుఁడు పెదవెంకటక్షితిభర్త
విద్వత్ప్రియుఁడు చినవెంకటాద్రి

ఐశ్వర్యశాలి పెద్దప్పలనృపమౌళి
యతిదయాంభోధి చినప్పలన్న
భవ్యవిశ్వంభరాభారభరణనిపుణు .
ఘనభుజాబల విజితదిగ్దంతులధిక
నిర్మలస్వాంతు లత్యంత నీతిమంతు
లగుచువిఖ్యాతిగాంచిరి జగతియందు.

ఉత్సాహావృత్తము. గుణనిధానమైన పుట్టకొండ శౌరికిన్వధూ
మణికిగోపమాంబకున్గుమారుడై జనించె వా
రణసమానబలుడు బాపిరాజు దానకర్ణుడున్
రణకిరీటియంచు బుధులురాజులెంతురాతనిన్.

గీ. బాపిరాజుకుమారులు భాగ్యనిధులు
పలికిబొంకనిధన్యులు బంధుహితులు
సుప్రసాదముఖుండు జగ్గప్రభుండు
భక్తసులభుండు హనుమన్నృపాలకుండు.

కం. హనుమద్భూజానికినం
దనుజై బాపన్నజగ్గ నరనాధుడురా
మనృపాలక వెంకటపతు
లనువారలు హాతిభుజంబులనదగిరి ధరన్.

వ. అందు.

సీ. బాపిరాజేంద్రసుతులు సౌభాగ్యయుతులు
ఘనులుసింహాద్రినృపుడు జగ్గప్రభుఁడును

నందుసింహాద్రిరాజు విఖ్యాతిఁగాంచె
శత్రుగజసింహుఁడితఁడని జనులుపొగడ.

చ. మనునిభుఁడైన బావన్నృపమౌళికి రెండవనందనుండు శ్రీ
తనయసమానమూర్తి సతతద్విజభక్తిపరాయణుండు స
ద్వినయవివేకభూషణుఁడు ధీరుఁడుబంధుజనప్రియుండు కాం
చనగిరితుల్యతేజుఁడగు జగ్గనృపాలుఁడు పూజ్యుఁడుర్వరన్.

గీ. బావశౌరికిదమ్ముఁడై ప్రబలినట్టి
జగ్గరాజుబలంబున దిగ్గజంబు
కవిజనంబుల పాలింటి కల్పతరువు
పాత్రవంతుండు నుతికెక్కె జగతియందు.

గీ. అతనిపుత్రులు వెంకన్న యధికబలుఁడు
శ్రీహనూమంతుఁ డరికరిసింహరాజు
భానుతేజుఁడు రాజన్న మానఘనుఁడు
పద్మరాజనృసింహుఁడు భాగ్యశాలి.

గీ. భాగ్యనిధియగు వెంకటపతికిసుతులు
లక్ష్మనరసన్న పెదమాళ్ళు లలితమూర్తి
జగ్గరాజు నారాయణ జనపతియును
వార్తకెక్కిరి సకల భూవరులసభల.

గీ. అందు జగ్గనృపాల పురందరునకు
నందనులు సంభవించి రానందఘనులు
వెంకటపతిక్షితీశుఁడు విప్రహితుఁడు
కృష్ణభక్తుఁడు వేంకటకృష్ణరాజు.

క. నాధాయణ దేవునికృప
నారాయణభూవరునకు నారాయణసే
వారూఢుఁడైన పుత్త్రుఁడు
ధీరుఁడు వెంకన్న ప్రబలెఁ దేజోనిధియై.

క. హనుమన్నృప మాళికి నం
దనుఁడగు వేంకటనరేంద్రు తనయులు నమరా
ర్జునుఁడనఁదగు రాజన్నయు
హనుమంతుఁడు జగ్గరాజు నతిపుణ్యాత్మల్.

వ. అందు.

క. హనుమంతయ్యకు ముగ్గురు
తనయులుప్రభవించి రధికధైర్యులు తేజో
దినమణి వెంకన్నయు శో
భనచరితులు రామచంద్ర బలభద్రనృపుల్.

వ. ఇవ్విధంబునఁ బుట్టకొండ మహీమండలాఖండలుని వంశంబు విస్తరిల్లుచుండె, నిటమీఁద శ్రీపేరభూపాలచంద్రుని సంతతి క్రమంబు వర్ణించెద.

ఉ. మేరుసమానధీరుఁడన మేఘునితోఁ బ్రతివచ్చు దాతనా
సారసమిత్త్రతేజుఁడనఁ జంద్రజయంత వసంతసుందరా
కారుఁడనంగ వాసవుని కైవడి భోగియనంగనన్నిట
న్బేరువహించె వత్సవయ పేరనృపాలుఁడు రాజమాత్రుఁడే.

శా. ఆపేరప్రభు సార్వభౌమునకు నారాంబామహాదేవికిన్
శ్రీపెద్దిక్షితినాథుఁడప్పలధరిత్రీభర్తయుం గోనపృ

ద్వీపాలుండును రాజభూమిపతియున్దిమ్మక్షమాజాని ప్ర
జ్ఞాపూర్ణుండగుజగ్గరాజమణియున్ జన్మించి రాత్మోద్భవుల్

గీ. పెద్దలగువారిమన్నించుఁ బెద్దిరాజు
దాతలకుదాత యప్పలధరణివిభుఁడు
మానధనమునఁ గురురాజు కోనరాజు
గుణపయోనిధి రాయపక్షోణిభర్త.

గీ. వారితమ్ముఁడు గాంభీర్యవారిరాశి
తిమ్మరాజశిఖామణి తేజరిల్లె
నతనికీర్తి నటించు శీతాద్రిసేతు
మధ్యపృథ్వీశ్వరాస్థాన మంటపముల.

సీ. అభ్యాగతులకు మృష్టాన్న సత్రములిడు
బీదల గనుగొని బ్రోదిసేయు
నభయంబొసఁగు శరణాగతజనులకు
బ్రాహ్మణపక్షంబు పదిలపఱచు
వినయవివేకము ల్దనసొమ్ముగా నెంచు
సుతులపోలిక నిజాశ్రితులఁ బ్రోచుఁ
గొండెముల్జెప్పిన కూళలశిక్షించు
మనవిచెలించుఁ గాదనక నెపుడు

గీ. సత్యమేపల్కు ధర్మమేసంగ్రహించు
ననుచుబుధులు నుతింప విఖ్యాతిఁగాంచె
వత్సవయ పేరధారుణీశ్వరునిసుతుఁడు,
రమ్యగుణశాలి శ్రీతిమ్మరాజమౌళి.

సీ. రణమున గుర్రింపు రౌతులబరిమార్చి
వాసిగా నెరజర్ల వాకలోనఁ
పెద్దాపురంబున బిరుదాంకపురిలోన
యవనవీరులఁ బరాహతులఁ జేసి
బ్రతిఘటించు నరేంద్రసుతుని దర్పమడంచఁ
దిరుపతి చెంత భూవరుల మెచ్చఁ
దూరుపునాట శత్రుక్షత్రినక్షత్ర
రుచిమాపుమాపె సూర్యుండనంగ
గీ. నంగవంగకళింగ చోళాదిదేశ
వసుమతీనాథ సభలలో వార్తకెక్క
వత్సవయ్యపేరధారుణీశ్వరుని సుతుఁడు
రమ్యగుణశాలి శ్రీతిమ్మరాజమౌళి.
సీ. బిరుదాంకపురిని సుస్థిరముగా నిర్మించెఁ
బాలమున్నిటిని బోలు చెరువు
తిరుపతి వాల్మీక గిరినూలవల్లిని
ఫలవృక్షవనములు నిలిపె జాల
నృహరిగేహ తటాకనిక్షేపవనములు
కొమరుగాఁ బెద్దాపురమునను నిచె
విశ్వనాథకవీంద్ర విరచితశేష ధ
ర్మప్రబంధము సాదరముగనందె
విప్రవంశప్రతిష్ఠలు వెలయఁజేసె
బుత్రులనుగాంచె నీతినిపుణమయోత

వత్సవాయాన్వయమునకు వన్నె దెచ్చె
నెంచ్చఁ బేరయతిమ్మధాత్రీశ్వరుండు.

ఉ. పేరమహామ్మహీక్షితివశేఖరుఁ డద్భుతశౌర్యధైర్య దు
ర్వారుఁడు మెచ్చి పైఁడిరెయురవాల్ దనకేలనొసంగు వేళఁ బై
త్యారిసమానమూర్తి తనహస్తముమీఁదుగ నందె వార్థిగం
భీరుఁడు వత్సవాయకులపేరయ తిమ్మనృపాలుఁ డున్నతిన్.

క. ఆతిమ్మశౌరితమ్ముఁడు
చేతోజసమానమూర్తి చినజగ్గధరి
త్రీతలపతి మానపతీ
చేతోధనహారియైన చెలువునఁ దనరెన్.

చ. పలుకులయందు వాణిముఖపద్మమునందు ముకుందురాణి శ్రీ
తనహృదయాంబుజంబున సుదర్శనపాణి బలోజ్జ్వలద్భుజా
ర్గళమున దుర్మదారిభయకారి కృపాణి వహించె ధన్యునిన్
సలలితమూర్తి వత్సవయజగ్గనృపాలు నుతింపశక్యమే.

వత్సవయ పేరధారుణీశ్వరుని పుత్రుఁ
డైన శ్రీతిమ్మనృపతికి దాననిధికి
రాయపవ్రిభుగోపాలరాజు రాము
చంద్రులన సుతులుదయించి రింద్రసములు.

వ. అందు.

గండరగండలాంఛనుఁ డఖండితభండనచండవిక్రమా
ఖండలనందనుండు శశిఖండకిరీటి సుధాంశుమండలీ

కుందరిరాజరాజ గజఘోటక పాండురకీర్తి పూరితా
జాండుఁడు రాయపక్షితివరాగ్రణి కేవలరాజమాత్రుఁడే-

సీ. తనప్రతాపము వైరితారకాగ్రహసము
హమునకు సూర్యోదయంబుగాఁగఁ
దనకృపారసము బాంధవజనకైరవ
సంతతులకుఁ జంద్రకాంతిగాఁగఁ
దనబిరుదంబు లుద్ధతశాత్రవ ప్రత్యర్థి
తతులకు సింహనాదములు గాఁగఁ
దనపాదనఖరేఖ వినమదుర్వీశ మూ
ర్ధములకుఁ బువ్వులదండగాఁగ

గీ. నలరుజగదేకవీర రాజాధిరాజ
రాయవేశ్యాభుజంగాది రమ్యబిరుద
శాలిశ్రీతిమ్మభూపాల మౌళిసుతుఁడు
వత్సవాయరాయపక్ష్మావల్లభుండు.

మ. ఘనశౌర్యంబునదుర్మదాంధనృపులన్ ఖండించిసత్కీర్తిచే

. . . .

పెనయస్ఫీతపురంబు ధర్మపరుడై యేలెన్నమస్తార్థులన్
మనిచెన్దిమ్మనృపాలురాయపమహీనాథుండు భాగ్యోన్నతిన్

సీ. శ్రీరామునకుఁ గట్టమూరునఁ గట్టించె
గుళ్ళుమంటపములు గోపురములు
గంభీరజలతటాకంబు ద్రవ్వించెగ్ర
హాస్థపురంబున సుస్థిరముగఁ

బొలుపుగా వాల్మీకి పురిగాఁడ్రకోటను
ఫలభూజవాటిక ల్పదిలపరచెఁ
బ్రస్తవ్యమగు హరిభక్తి సుధోదయం
బను మహాకృతిరత్న మంటుకొనియె
బేరుగలుగు మహమ్మదు బేగునదియు
మెచ్చదగిన ఢమామీలు దెచ్చుకొనియె
బగతులగువారి గుండియల్దిగులుకొనఁగఁ
దిమ్మనృపరాయప క్ష్మాధీశ్వరుండు.

చ. ప్రతిభఁదనర్పు వత్సవయ రాయమహీశ్వరు చేతి హేతిదే
వతమహిమంబు చిత్రమనవచ్చుఁదనున్ హృదయాంతరంబునన్
ధృతినిమిషంబు నిల్పుకొను ధీరవిరోధుల వాజిమేధస
త్క్రతుశతసాధ్యమైనసురరాజపదంబున నిల్పుఁ గ్రక్కునన్.

సీ. దర్పాంధయవన మస్తకముల బురుజులు
గట్టించెనమ్మయ్య గట్టుచెంత
లొంపకలోవలో గుంపులుగొనిపోర
వచ్చినదొరల గర్వంబడంచె
జెలగిపోట్రాజును జేపట్టి రాఘవ
రాజు దేశమునకు రాజుఁ జేసె
శరభరాజును గుహాంతర వాసుఁ గావించి
యతనిగూడెంబు వీరన్నకిచ్చె
గడుసు మన్నీల భృత్యులుగానొనర్చె
నిగ్రహానుగ్రహంబులు నెగడజేసె

వత్సవయ తిమ్మధారుణీశ్వరునిసుతుఁడు
రాజమాత్రుఁడె రాయపరాజశౌరి.

మ. సులతాన్ శాహబహద్దరబ్దులహసన్ క్షోణీంద్రుచేఁ బూజ్య
పింగళమాదన్నబుధేంద్రుచేతబహుసత్కారంబులందెన్నబా
బులుసాధింపఁగలేని దుర్గనికరంబుల్ లీలచేగెల్చి ది
క్కులకీర్తుల్వెలయించెరాయపమహాక్షోణీశ్వరుండున్నతిన్.

సీ. ఘోటకవాహినీ ఝూటకరక్షక పార
సీకసైనిక శిరశ్ఛేదకుండు
రణరంగ విజయేందిరాకరగ్రహణమం
గళయోగ్య పటహాశంఖస్వనుండు
చంచలలోచనాజన మనోధనహారి
సౌందర్యజితపంచ సాయకుండు
ఫాలాక్షరాఘవ భార్గవపార్థాది
కార్ముకవిద్యా ప్రగల్భసముడు
ద్రవిణసామర్ధ్య విఖ్యాతిరాజురాజు
భోగసురరాజు సత్కళాభోజరాజు
సరసతిమ్మప్రభు క్షీరజలధిరాజు
భళిరెశ్రీవత్సవాయ గోపాలరాజు.

క. అమ్మానవేంద్ర మౌళికిఁ
దమ్ముండనరామచంద్ర ధరణీపతికిన్
గమ్మవిలుకానితండ్రికి
నిమ్మహిలోఁ దారతమ్య మెన్నందగునే.

ఉ. ధర్మముఁ బూనఁడో గురుబుధద్విజరక్షణ మాచరింపఁడో
దుర్మదచిత్తవృత్తులగు దుష్టవిరోధుల నిగ్రహింపఁడో
నిర్మలకీర్తి లోకములనించఁడొ సర్వగుణాభిరాముసం
తర్ముఖురామచంద్ర నరనాథుని రాముడనంగఁ జెల్లదే.

గీ. వత్సవయ తిమ్మనసుమతీ వల్లభునకుఁ
తనయుఁడైనట్టి రాయపధరణిపతికి
రాణియైవిష్ణునకు రమారమణికరణి
శుభగుణకదంబ రాణించె సూరమాంబ.

క. ఆరాయప నృపవరాళికి
సూరాంబకుఁ బుత్రులధిక శూరులుతిమ్మ
క్ష్మారమణుఁడు బలభద్ర మ
హారాజునుగల్గి రచ్యుతాంశమువలనన్.

వ. అందగ్రజుండు:

సీ. అభ్రమాతంగాది హరిదంతదంతులు
ధేనుకాతతితోడఁ దిరుగుఁదోడఁగఁ
కులపర్వతంబు లగ్గలమైనబడలిక
నడలంగమిగుల విశ్రాంతిఁబొందెఁ
బాతాళలోకాధిపతియైన శేషాహి
సతికంఠ కంఠహారతభజించె
వృద్ధకచ్ఛపరాజు వీఁపునొప్పికిబాసి
జ్ఞాతిదర్శనకాంక్ష జలధికేగె

నలహరిశ్చంద్ర నాభాగనహుష భరత
రంతిదుష్యంత పృథుభగీరథులమాడ్కి
ధన్యుఁడగు వత్సవయ తిమ్మధరణివిభుఁడు
భూమిభారంబు నిజభుజంబున వహింప.

చ. కరులతిమందబుద్ధు లురగప్రభుఁడు న్గుటిల ప్రచారుఁడా
గిరులు మృదుత్వహీనములు కేవలతీవ్రుఁడు ఘోణినాథుఁడీ
విరసుల పొందు చాలునని వేడుకఁ జేరె ధరాలతాంగి సు
స్థిరగుణశాలి వత్సవయతిమ్మనృపాలు విలాసము స్సనాథున్.

చ. విమతులు వత్సవాయకుల విశ్రుత తిమ్మనృపాలు మండలా
గ్రమునకు నాజిలో నెదురుగాఁ జనినిల్చినవారు సూర్యబిం
బము విదళించిపోవుటయుఁ బాయక తద్రవిఖండముల్ మహో
త్తమరుచిసంపదన్ మెరసె ద్వాదశభాస్కరులై జగంబునన్.

ఉ. రాజులలోన వత్సవయరాజులు ధన్యులు వారిలోపలన్
దేజముఁ గాంచెఁ బేరనృపతిమ్మమహీశ్వరుఁ డంతకన్న రా
రాజయి మించె రాయపథరావిభుఁ డాయనకంటె వైభవ
భ్రాజితుఁడయ్యెఁ దిమ్మనృపరత్నము రాజకిరీటశోభియై.

మ. ధరణీనాథ మహోపహారబహువేదండాళిగండస్రవ
ద్వరసప్తచ్ఛదగుచ్ఛగంధవిలసద్దానాంబు ధారార్ద్రమై
సిరికిం బ్రాపయి వత్సవాయకులజ శ్రీతిమ్మరాజేంద్రభా
స్వరసంసద్భవ నాంగణంబు దనరున్ సామంతసంసేవ్యమై.

ఉ. భోగముఁ దేజమున్ సుకృతమున్ బలమున్ గృపయు న్నవంబువి
త్త్యాగముపూర్ణభావము మహావిభవంబును గల్గిరక్షణో

దోర్యోగిదిగీశ్వరాంశముల నుద్భవమొంది ధరిత్రిఁబూనె నా
భాగువిరీతిఁ దిమ్మనరపాలశిరోమణి భాగ్యసంపదన్.

సీ. రాజులుమెచ్చఁ బరాకోట సాధించి
నరహరిదేవు దుర్నయమడంచె
గుదురైనబావిణి కోటలగ్గలువట్టి
యోమకోటంతయు నుర్విఁగలిపె
దుగరాజు మొదలైన దొరలనుభంగించి
విశ్వంభరునియుద్ధ విరతుఁజేసెఁ
దగబూసవాటి సీతారామభూపాలుఁ
డభినుతింపగ విజయంబుఁగాంచె
నరిసముతుయవనాధీశు దురగపతినిఁ
గయ్యమునగెల్చె లోకవిఖ్యాతిఁజెందె
వత్సవాయాన్వయమునకు వన్నెదెచ్చె
రాయనృపాలు శ్రీతిమ్మరాజమౌళి.

చ. హరిహర పద్మజాంశభవుఁడై తగునేనుగులక్ష్మణార్యుచే
నురుచిరశబ్దభావరస గుంభదలంకృతిమాధురీమనో
హరమగుద్రౌపదీ పరిణయంబను నుత్తమకావ్యమందెను
స్థిరముగుకీర్తి పొంపెసఁగఁ దిమ్మనృపాలుఁడు ధర్మవర్ధతిన్.

మ. నిధినిక్షేపతటాక దేవగృహముల్నిర్మించె నుద్యద్దయో
దధియెదీనులఁబ్రోచె షోడశమహాదానంబులుం జేసెనం
బుధిపర్యంతధరిత్రియేలె బుధులన్బోషించె సంపూర్ణ ధ
ర్మధనుండైనుతికెక్కె వత్సవయతిమ్మక్ష్మాపతీంద్రుండిలన్.

క. క్షితిరాజన్వతియై సు
స్థితిగాంచెను దిమ్మనృపతిచేతన్ తారా
తతిమతియయ్యును జ్యోతి
ష్మతియగునే రాత్రిచంద్రసంగతిదక్కన్.

గీ. అమ్మహారాజు సోదరుండనఘమూర్తి
విక్రమస్ఫూర్తి రాణించె విశదకీర్తి
యింద్రునకుఁ దమ్ముడైనఁ యుపేంద్రునట్లు
రమ్యగుణశాలి బలభద్రరాజమౌళి.

గీ. ఆదివిష్ణువు శ్రీకృష్ణుఁడైన వేళ
నన్నయైనట్టి బలభద్రుఁడంతశౌరి
తిమ్మరాజేంద్రుడగు వేళదమ్ముడయ్యె
ననఁగబలభద్రరాజు విఖ్యాతిగాంచె.

సీ. సౌష్టవజితపుష్పచాపంబురూపంబు
గవిమనోరథపూరి కరముకరము
చంద్రబింబ ప్రభాసదనంబు వదనంబు
స్మృతవిష్ణు సత్కథా శ్రేణివాణి
శరణాగతత్రాణ సదయంబు హృదయంబు
గురునమస్కార తత్పరముశిరము
బహుబాంధవాగమాభరణంబు శరణంబు
సురనదినిర్మల స్ఫూర్తి కీర్తి
వత్సవాయరాయపక్ష్మావల్లభునకు
సూరమాంబకు సుతుఁడైన సుందరునకు

గలితతేజఃప్రపూర్ణదిక్కుందరునకు
రమ్యబలభద్రరాజపురందరునకు.

సీ. ధర్మతనూజుఁ డీధరణీపతికిఁ జోడు
బవరంబులోఁ బొంకు పలుకఁడేనిఁ
జలధనంజయుఁ డీమహారాజునకు సాటి
శూరసాణికి వెన్నుఁ జూపఁడేని
హరిణాంకుఁ డీ గుణాకరునకు జతవచ్చు
మేనకళంకంబుఁ బూనఁడేని
కందర్పుఁ డీనృపాగ్రణికిఁ దుల్యుండగు
లలిననంగుఁడుగాకఁ జెలఁగనేని
సత్యశౌర్యయశోరూప సంపదలను
గడమరాజులు సములని నుడువఁదగునె
యనుచు బుధులెన్న వత్సవాయాన్వయమునఁ
బ్రభను విలసిల్లె బలభద్రరాజశౌరి.

మ. అమితఖ్యాతిసమూలమైన కృతిఁ దానందెన్ని రాతార్జునీ
యము శ్రీరాములపేర బద్యశతకం బారూఢి నిర్మించె భో
జమహీజానిగతిన్ బ్రసిద్ధిఁ గనియెన్ సాహిత్యపారజ్ఞుఁడై
రమణన్ శ్రీబలభద్రరాజు ప్రజలన్ రక్షించె ధర్మస్థితిన్.

మ. బలభద్రప్రభుమౌళికిన్ సిరులచే భాసిల్లు వెంకాంబకున్
బలశౌర్యార్జవ చండశాసనుడు శుంభద్వైరి రాజన్యమం
డలవేదండ ఘటామృగేంద్రము నిరూఢక్షేముఁ డత్యంతని
శ్చలధైర్యుండుదయించె రాయపమహీశస్వామి భాగ్యోన్నతిన్.

సీ. కాంతాకటాక్ష వీక్షణావట్పదములకుఁ
దనవదనంబు పద్మంబుగాఁగ
సూరిదారిద్ర్యాంధకారంబునకుఁ దన
వితరణంబినకర ప్రతతిగాఁగ
దుష్టారిజలధర స్తోమంబునకు, దన
జయవిక్రమము ప్రభంజనముగాఁగ
విష్ణుదేవు పదారవిందంబులకుఁ దన
సరసచిత్తము రమ్యసరసిగాఁగ
రాజవిద్వత్సభా నాట్యరంగములకుఁ
గలితవిజ్వరక్తి ఘనరక్తిగాఁగఁ దనరె
వత్సనయబలభద్ర భూవరునిసుతుఁడు
ప్రణుతగుణశాలి రాయపరాజమౌళి.

సీ. శత్రుతేజోనలజ్వాల చల్లార్చుచోఁ
ధారాళమైనట్టి భూరివారి
యనిగెల్చు సిరిచూపులను నల్లగలువల
నలరంగఁ జేయుచోఁ దళజన్మారి
పరిపంథిభూవర ప్రాణమారుతము
ప్రాణసేయుచోఁ బడగధారి
చక్కనిమగల నచ్చరలకుఁ గూర్చుచోఁ
జాతుర్యమెఱిఁగిన సౌఖ్యకారి
ఖలమదవిదారి భీమసంగరవిహారి
యొప్పులమిటారి సాధుజనోపకారి

ప్రస్తుతివహించె రాయపరాజశౌరి
కరమునవసించు రంగుబంగరుకటారి.

చ. శుకకలహంసబర్హిబలసూచనరత్న సవర్ణసింధుబా
హ్లికముఖదేశసంభవ సమిద్ధహయంబుల నోలిదెచ్చికా
నుకలిడిదేశనాథులు మనుప్రతిమాను నవార్యశౌర్యతా
రకరిపుతుల్యు వత్సవయరాయనృపాలుని గొల్తురెవ్వరున్.

మ. సరసాత్మున్ నిరతాన్నదాన కలనాసంతోషితానందభూ
సురపాళిన్ శుభవాక్యవర్ధితగజస్తోమాస్వరాజ్యార్థ సు
స్థిరలక్ష్మి పరిపూర్ణరమ్యభవనున్ శ్రీవత్సవాయాన్వయా
భరణున్ రాయపరాజచంద్రునిదగున్బల్మారు వర్ణింపగన్

గీ. రూపునసకాదు విక్రమాటోపమునను
మాధవుని గెల్చి విఖ్యాతమహిమగాంచె
బద్మనాయకవిజయంబు బదిలపఱచె
దేశమున రాయపక్ష్మాధీశ్వరుండు.

ఉ. కొండలుపిండిసేయుదురు ఘోరరణంబున జండవైరి వే
దండమదంబులింక బెడిదంబుగ సింహరవంబొనర్తురు
ద్దండమృగేంద్రసంఘముల దర్పమణంతురనంతశౌర్యపా
ర్థుండగు రాయపప్రభుశిరోమణికిన్ హితులైన సైనికుల్.

సీ. శ్రీవత్సవయవంశ సింధురాకా సుధా
కరుడైన బలభద్ర ధరణీపతికి
సుతుడగు రాయపక్షోణిభర్తకు గొట్టు
ముక్కులసత్కుల ముఖ్యుడయిన

భగవన్నృపాలునిపట్టి యారాగమ్మ
గారికిఁ బుట్టిరి ఘనులు సుతులు
భానుశశాంక వైశ్వానర తేజులు
పద్మజపద్మాక్షభర్గసములు
బాహుబలశాలి తిమ్మభూపాలమౌళి
భోగబలవైరి బలభద్రభూపశౌరి
సూరివర్ణితగుణతతి సూరనృపతి
ధర్మసంవర్ధనులు మహాదానఘనులు.

వ. అందు,

శా. ఉద్యద్భాను సమాన తేజుని మహాయుద్ధక్షమాపార్థునిన్
మాద్యద్దిగ్గజ సారశోభితుని శుంభద్ధైర్య హేమాచలున్
విద్యాభోజుని రాయపప్రభుసుతున్ విస్తారసత్కీర్తివై
శద్యన్ మెచ్చఁగవచ్చువత్సవయవంశశ్రేష్ఠుఁదిమ్మప్రభున్

సీ. నాల్గువక్త్రములుఁబూనని బ్రహ్మదేవుండు
బాహుయుగ్మముగల బలివిరోధి
ఫాలనేత్రుఁడుగాని భావభవారాతి
వేయికన్నులు లేని విబుధభర్త
యేకచక్రరథాంగ మెసఁగని భానుండుఁ
మృగలాంఛనుఁడుగాని తొగలవిందు
పంచసంఖ్యాతీక బాణుఁడౌమీనాంకు
డౌర్వాప్తి జెందని యంబురాశి

బోధవిక్రమానుగ్రహాభోగధాము
దానసౌందర్య గంభీరతాగుణముల
వత్సవయ రాయపక్షితీశ్వరునిసుతుఁడు
పాలితబుధాళి తిమ్మభూపాలమాళి.

ఉ. చందనసన్నిధిన్దరులు సౌరభవంతములైనరీతిఁ దా
రందఱు దాతలై మెలఁగిరందఱు సంగరరంగశూరులై
రందరు భవ్యకావ్యవిదులై నుతికెక్కిరి విక్రమాద్రిజా
నందనుఁడైన తిమ్మనరనాథుని సన్నిధియున్న సజ్జనుల్.

ఉ. ధీరులునన్నుతింప బహుదేశలిపుల్ బహుదేశభాషలున్
సారకవిత్వసౌష్ఠవ గసజ్ఞతయున్ దనసూక్ష్మబుద్ధిచే
నేరిచె విద్యలన్నిటికి నిత్యవిభూషణమైన యీవిచే
భూరియశంబుగాంచెగుణపూజ్యుఁడు తిమ్మనృపాలుఁడిమ్మహిన్

క. ఆయనసోదరుఁడు నృపో
పాయన మత్తేభదానపరిమళసాదు
గ్రీయుతభవనద్వారుఁడ
జేయుఁడు బలభద్రరాజశేఖరుడలరెన్.

సీ. హరిపదాంబుజ నిరంతరభక్తి నీరాజు
నెంచి రుక్మాంగదు నెంచవలయు
సకలవిద్యాబోధ సామగ్రినీరాజు
నెంచిభోజనృపాలు నెంచవలయు
శాత్రవగర్వభంజన యుక్తినీరాజు
నెంచి యింద్రతనూజు నెంచవలయుఁ

జండశాసనగుణార్జవమున నీరాజు
నెంచిసుగ్రీవుని నెంచవలయు
గలితగుణవంతులకు నగ్రగణ్యుఁడధిక
పుణ్యుఁడీనరనాథవరేణ్యుఁడనుచు
బుధులు మెత్తురు బలభద్ర భూవరేంద్రు
రాయపమహీశసాగర రాజచంద్రు.

ఉ. వైరిగజాంకుశంబు గుణవద్ద్విజసంతతికెల్లఁ గొంగుబం
గారము బంధుకోటికిసుఖంబుగ నబ్బినపెన్నిధానమం
భోరుహనాభభక్తికిని బుట్టినయిల్లు విలాససంపదన్
మారుడు రాయపప్రభుకుమారుడు సూరనృపాలుఁ డెన్నగన్.

గీ. రాఘవాంబకు రాయపరాజమణికి
దనయుఁడైనట్టి శ్రీతిమ్మధరణిపతికిఁ
బుత్రుఁడుదయించె జగపతిభూపమౌళి
వాసుదేవాంశమున వంశవర్ధనుండు.

చ. వినఁగనలేనికుండలిని వీడ్కొనియించుకయున్ జలింపజా
లనిగిరులన్ హసించిగతులన్బహుమాంద్యముబూనుదంతులన్
గొనకొనిరోసివృద్ధకిటి కూర్మలపై యపారాగమేదిమే
దినివరియించె శ్రీజగపతిక్షితినాథు కుమారుమన్మథున్.

ఉ. భూమిఫలించె బంధువులపాల్పగుకోరికితోడ భూసుర
స్తోమముసంతసిల్లె బలసూదనముఖ్యసువర్వకోటితో
క్షామముజారెవైరి నృపగర్వముతోడ భళీరెసన్నుత
స్తోమభుజోన్నతిన్ జగపతిప్రభుచంద్రుఁడు రాజ్యమేలఁగన్.

ప్రథమాశ్వాసము.

సీ. కన్నుల నుగ్రాంధకారంబువలెగమ్మి
గట్టుపుట్టలుచెట్లు గాననీదు
కఱకుగుత్తఁపుఁగ్రొత్త గడుసుసంకిలిజోడు
హత్తినగతి హజ్జలాడనీదు
చెవులదాళం బమర్చినమాడ్కి బంధించి
లేమల మొర్రలాలింపనీదు
లలినాటియున్న గుండెలలోనిగాలమై
యూర్పునపడలింప నోపనీదు
వత్సవయ జగపతిమహాసుమతీశ
విజయధాటీసమాటీక విజితముఖ్య
జాఫరలిఖానమానస స్తంభవప్ర
గల్భరూఢభయావేశగాఢతమము.

సీ. యవనకాంతాముఖాబ్జాసక్త మధుమద
రాగాతపంబులుహిఁదొలంగ
బిబ్బిలవలిగబ్బి గుబ్బగుబ్బలులపై
గ్రమ్ముకప్రుదుమూరమ్ములణగ
బారసీక కృశోదరీరమ్యలోచన
కువలయంబుల వానగురియఁజొచ్చె
మధుపాయిరిపువధూమధురకథాపిక
స్వరసంతతులకావి శ్రాంతియొదవె
గరుడగంధర్వకిన్నర ఖచరముఖ్య
విబుధసంస్తుత్యసాహసవిజయకలిత

నత్నవయుజగపతి మహావసుమతీశ
రణఘనాగమఘన విజృంభణమువలన.

చ. మొగమునగుల్కు-వీరరసమోహనకాంతియు ధైర్యలక్ష్మికి
మగుజగెత్తొమ్ము భూరిసముదారివ్రూదాయుధభృన్మహాభుజా
యుగములుజూచియెంత వలపోజయలక్ష్మివరించెనాజిలో
జగపతిభారుణీరమణశౌరినిపత్నవయాన్వయోనయున్.

చ. జగపతిరాజసింహాకరసంభృత ఖడ్గఘటోద్భవుండుసాం
వృగపరవాహినీశ్వర సముత్కటజీవనమెల్లఁగ్రోలిన
ద్భుగ ఘనరాజమండలవిరోధముచేసిన జావరల్లివిం
ధ్యగిరివినామ శేషమగునట్టుగనుంచెజగద్ధితంబుగన్.

సీ. సాకేతపురరత్న సౌధపార్శ్వస్థిత
సురభూజవాటికాంతరసుధాస
రోరాజతీరచింతారత్న గృహచంద్ర
కాంతశిలాతలకలితకువల
పర్యంకజానకీభామావినోదిని
శ్రీరాఘవునిమనోవారిజమున
భావించిపూజలు గావించిసేవించి
పులకితగాత్రుఁడై పూర్ణమోద
బాష్పబిందుస్థగితనేత్రపద్ముఁడగుచు
బ్రత్యహము రామమంత్రజపంబుసేయు
నౌరరాఘవభక్తజనాగ్రగణ్యుఁ
డనఁగ జగపతిరాజువిఖ్యాతిఁగాంచె.

చ. పదములుఁ గీర్తనల్ రుచిరపద్యశతంబులు రాగమాలికల్
మృదుపదదండకంబులు సమిద్ధగతిన్ రచియించి కామిత
ప్రదునకు భద్రశైలరఘుభర్తకుఁ గానుకగా నొసంగె నా
త్రిదశులు మెచ్చ గాజగపతిప్రభుచంద్రుఁడు భక్తి పెంపునన్.

గీ. పుణ్యవత్సవయాన్వయాంభోధిచంద్రుఁ
డైనజగపతినృపతి యర్ధాంగలక్ష్మి
యుభయకులకీర్తిసంధాయి శుభచరిత్ర
యలరు సీతమ్మ శిరులచేఁ గలిమికొమ్మ.

సీ. దమయంతికైవడి రమణుని సేవించె
రుక్మిణివలె భాగ్యమహిఁ గాంచె
ననసూయపోలిక నన్ని నోములు నోచె
వాణిరీతిఁ బవిత్రవాణియయ్యె
వినతచందంబున వినుతశీలముఁ బూనె
రోహిణికరణి సద్రుచి వహించె
భూదేవిమాడ్కి సొంపుగఁ దాల్మి చేకొనె
మితమూర్తినర పెఁడు సమితత్రిభాతి
నన్నదానములిడె విశాలాక్షిభంగి
భూప్రజలఁ గల్పలతవోలె బ్రోదిసేసె
దంతులూరి రామభూవరోత్తముని పుత్రి
ఖ్యాతసద్గుణనికురంబ సీతమాంబ.

శా. సీతాదేవికి సాటియైననతికిన్ సీతమ్మకున్ విక్రమ
ఖ్యాతిన్ రాఘవతుల్యుఁడౌ జగపతిక్ష్మాభర్తకున్ బుత్రుఁడై

చేతోజాతసమానమూర్తి జనియించె న్వ్యాసవాంశంబునన్
శ్రీతిమ్మప్రభుసార్వభౌముఁడు ధరాసీమంతినీకాంతుఁడై

శా. దేవబ్రాహ్మణభక్తి కిన్నృహము విద్వేషిక్షమాజానిసే
నావారాశికి మందరాద్రి గుణరత్న శ్రేణికాధాగము
ర్వ్యావామాక్షికిశోభనాశ్రయముదోర్వ్యశ్రాంతికిన్ప్రాపు వి
ద్యావిత్తంబులరాశితిమ్మనృపుఁడేతన్మాత్రుఁడేయెన్నఁగన్.

ఉ. శైలము సర్వలోకసురసంఘుని కేతనమైన మేరువే
సాలముయాచకాభిమత సంపదలిచ్చుసుపర్వభూజమే
శీలముసజ్జనోపకృతిసేయగజాలుచరిత్రమేమహీ
పాలుడులోకరంజన కృపాలుడు తిమ్మనృపాలుడేభువిన్.

సీ. సిరిగందమునదావి విరివినొందనతీవి
మవ్వంపుగొజ్జంగిపువ్వునీట
జలుకజొబ్బిలురీతిదలువలచెవియందు
తళతళవెన్నెల వెలయుభాతి
జిలికికడానిపైడికి జగాజిగిమాడ్కి
మీరి చీనావంచదారపాన
కమునఁదియ్యఁదనంబుకైవడి దలపుమా
నికమునాసంబు నెగడుకరణి
వత్సవయతిమ్మభూపాలవరునియందు
బండితాశ్రితవరకవిపక్షపాత
గుణముసహజంబుగాగ బాగుగరచించె
ధర్మనిర్మాణగుణశాలితిమ్మిచూలి.

చ. ఘనుని సృజించి వెండియును గల్పమహీరుహకామధేనులన్
మొనసి సృజించి కర్ణశిబిముఖ్యుల నెల్ల సృజించి ప్రోడయై
వనజభవుండు వత్సవయవంశమునందు సృజించె నెవ్వనిన్
ఘనతరనిత్యదానగుణగణ్యుని దిమ్మనృపాగ్రగణ్యునిన్.

గీ. అసురబాణాద్రులకు నునవాద్రితతికి
మఱియు శైలాద్రులకు హెచ్చు మహిమ గాంచె
వత్సవయతిమ్మ జగతీశ్వరుని మహిత
వితరణద్యుతిధీర తావిలసనములు.

శా. బాలామన్మథ వత్సవాయకులశుంభద్దీప్తుడౌ తిమ్మభూ
పాలుండాశ్రితసూరి సంఘములకున్ బల్హారు తానిచ్చు మేల్
శాలూలుం గనకాంబరంబులును భూషారత్న సద్వస్తువుల్
లీలన్ జిహ్వములు వేయుగల్గు ఫణియున్ లెక్కింపగా నేర్చునే.

ఉ. వేలకు వెల్తిలేని జవాలువిత్తపురాసులు గోసహస్రముల్
మేలగురత్నహారములు మిక్కిలిసొమ్ములు బాంకీలు హా
లూలుగు టాలు నందలములున్ భువనోన్నతభోగముల్ నగా
రాసులు గల్గె దిమ్మనృపరత్నము ప్రాపున రాచవారికిన్.

ఉ. శ్రీయుతుడై మహాపురుషశేఖరుడై ప్రియదారపుత్రదీ
ర్ఘాయురుపేతుడై నృపసమర్పిత సైంధవగంధసింధురో
పాయనపూర్ణుడై సిరికి బ్రాపయి వత్సవయాన్వయార్ణవా
త్రేయుడు తిమ్మభూవరవరేణ్యుడు రాజ్యము లేలుగావుతన్.

వ. ఇవ్విధంబున శ్రీరాయపరాజపురందరుని సంతానంబు వర్ధ

మానంబయ్యె. ఇమ్మహారాజులయిన గోపాలరాజ రామ
చంద్రిన రేంద్రులసంతతిక్రమంబు వర్ణించెద.

క. సూరపమహీపతియు నీ
తారామన్నృపాలమణియు దాసఘనుఁడా
శ్రీరామచంద్రరాజును
ధీరులుగోపాలరాజ దేవేంద్రసుతుల్.

సీ. వివిధార్థిసకలార్థవితరణదక్షులు
తపనకుమారుఁడీ ధరణిపతియు
సత్యవాక్యప్రతిష్ఠాపనాచార్యులు
ధర్మసుతుండు నిద్ధరణిపతియు
సంగరరంగప్రశస్త శౌర్యాధికుల్
దారకారియును నిద్ధరణిపతియు
దరుణీమణీమనోహర రూపశాలులు
విరివింటి జోదునిద్ధరణిపతియు
ననుచుఁదనగుణసంపద లనుదినంబు
పాఠకులువర్ణనము సేయఁబ్రభవహించె
భాగ్యనిధివత్సవాయ గోపాలరాజ
నందనుఁడు సూరరాజపురందరుండు.

శా. ఆసూరప్రభుమాళిపుత్రుడు మహోదారుండుశూరుండువి
ద్యాసర్వజ్ఞుఁడు బంధుసమ్మతుడు మేధాదేవతామంత్రినా
రీసూనాస్త్రుడు బ్రస్తుతింపగదగున్ శ్రీరాజగోపాలుడు
ల్లాసప్రోజ్జ్వల మానసాంబుజుడు లీలామానవుండుర్వరన్.

నీతియుతులు సీతారామ నృపునిసుతులు
ఘనుడు సూరపరాజు వేంకటవిభుండు
జగ్గరాజునుహరిహర. జలజసంభ
వాంశజనితులుబంధు జనానుతులు.

ఉ. ఇందుపురందరాశ్వగిరిజేశ్వర చందనకుంద తారకా
బృందసమానకీర్తి రిపువిభీషణపౌరుష శాలిదేవకీ
నందనవందన వ్రితధనంజయుడంబురహాక్షవరప్రిభా
సుందరమూర్తివత్సవయ సూరనృపాలుడు రాజమాత్రుడే.

ఉ. వేంకట శైలనాయకుని విష్ణునిభూరికృపాంబుధిన్ మనః
పంకజసీమనిల్పిదృఢభక్తినిపూజలుసేయుధన్యుని
శ్శంకుని మందహాసవిలసన్ముఖపద్మునిమెచ్చవచ్చుశ్రీ
వేంకటరాజశేఖరుని విశ్రితవత్సవయాన్వయోత్తమున్

ఉ. అగ్గలమైనయుద్ధదురహంకృతిచే నెదిరించు వైరులన్
దిగ్గుననుగ్గుసేయగల ధీరులకగ్రిసరుండుతద్ధయున్
బెగ్గిలివేడుచున్న రణభీరుల బ్రోచుదయావయోధిశ్రీ
జగ్గనరేశ్వరుండతనిసాటి ధనంజయుడెంతతలంపగన్.

వ. అందు.

మ. ఘనుడౌసూరన్నృపాలశేఖరునకున్ గాంభీర్యరత్నాకరుల్
దనయుల్ధన్యులుసంభవించిరి దయాదాక్షిణ్యసంశోభితుల్
వినయశ్రీనిధి జోగిరాజమణియున్ విఖ్యాతసౌందర్యనూ
తనమీనాంకుడనంగసొంపమరు సీతారామరాజేంద్రుడున్.

వ. అందు.

ఉ. దాతలలోన మేటి హిమధాముడు సోమునికన్న గల్పభూ
జాతము పెద్దచంద్రసురశాఖలకన్నను మేలుబంతిరా
ధాతనయుండు రాజవిబుధద్రుమకర్ణులకన్న దానవి
ఖ్యాతుడు వత్సవాయకులగణ్యుడు జోగినృపాలుడిమ్మహిన్.

ఉ. రాజులలోన దేజమునరాజిలు జాణకవిత్వవిద్యచే
భోజుడు పాలితాంధ్రశకభోజకలాట కళింగవంగ కాం
భోజుడు మందహాసరసపోషితభాషితభూషితాననాం
భోజుడు వత్సవాయకులపూజ్యుడు జోగినృపాలు డెన్నగన్.

గీ. ఈగిరాజుకన్న హెచ్చనగావచ్చు
జోగిరాజుకన్న బుద్ధిశాలి
భోగిరాజుకన్న భువనంబులో నెన్ని
చూడవత్సవాయ జోగిరాజు.

క. పాలిచ్చు కామధేనువు
పూ లెవ్వాడునిచ్చు గల్పభూజము సొమ్ముల్
శాలూలు వేలకొలది వ
రాలుగు బాలిచ్చు జోగిరాజేంద్రుడిలన్.

శా. వీరాగ్రేసరుడై పవిత్రావనిధియై విద్వజ్జనస్తుత్యుడై
పారావారగభీరుడై రిపుచమూపాలచ్ఛిదాదక్షుడై
సూరక్ష్మాపతిపుత్రుడై మహిమచే సొంపొందు ధన్యుండు సీ
తారామక్షితినాథశేఖరుడు సీతారామతుల్యుండిలన్.

క. జగదేకవీరుఁ డితఁడని
జగములువర్ణింప ధైర్యశౌర్య ప్రౌఢిన్
బొగడిహసించెన్బళిరా
జిగిమిగులగవత్సవాయ సీతన్నమహీశ్.

క. ఎన్నఁదగువత్సవయశూ
రన్నకుసుతుఁడైన జోగిరాజేంద్రుసుతుల్
సన్నుతచరితులుగుణసం
పన్నులు సూరనరనాథ బలభద్రనృపుల్.

ఉ. భోగముసౌఖ్యమున్ధృతియుపుణ్యమువైభవమున్జిరాయువున్
శ్రీగురుభక్తియున్యశము జెవ్వముమేలును గల్గినతఁడో
ద్యోగసమర్థుఁడై సుతులతో సిరితోసుఖియించుగాత శ్రీ
జోగినృపాలనందనుడు సూరపరాజు మహోన్నతస్థితిన్.

ఉ. ధాతకుసాటి విద్యల బుధస్తుతవిక్రమయుక్తిచేతమాం
ధాతకుసాటి యీవి జలదాతకు సాటి సుకీర్తిచేనిశా
నేతకుసాటియైతగిన నేర్పరియై బలభద్రరాజువి
ఖ్యాతివహించె నౌర మనుజాధిపతుల్దనభాగ్యమెన్నగన్.

మ. వినయోపేతులు వేదమూర్తులధికుల్ వెంకయ్యకున్నందను
ల్ఘనుడౌ వేంకటకృష్ణుడున్ సులలితాకారుండుసీతన్నయున్
జినజోగిప్రభుచంద్రుడున్ సుకృతియౌశ్రీసూర్యరాజేంద్రుడున్
వనజాతాక్షు చతుర్భుజంబులగతిన్ వర్ధిల్లిరభ్యున్నతిన్.

సీ. విష్ణుపూజాభి వర్ధిష్ణుండు సంగ్రామ
జిష్ణుండు వేంకట కృష్ణఘనుడు

పూర్ణవిభాలుఁడాపన్నరక్షకుఁడుసం
పన్న శేఖరుఁడు సీస్న
భోగదేవేంద్రుఁ డభ్యాగతసుముఖుండు
వాగీశతుల్యుండు జోశి
రాజీవబాంధవ తేజుండు సత్కళా
భోజుండుసూరపరాజసుతు
వత్సవయ వేంకటపతీశ్వరుని సుతులు
భువనసమ్మతచరితులు పుణ్యమతులు
వార్త కెక్కిరిసకల భూవరసభాంత
రములవిద్వజ్జనంబులు బ్రస్తుతింప.

గీ. రామచంద్రమహీపాల రత్నమునకు
సుతులుగోపాల కృష్ణభూపతియుఁ జేర
రాజమౌళియు రఘునాథ రాజనంగ
జాలవిఖ్యాతిఁగాంచిరి సభలలోన.

క. గోపాలకృష్ణభూపతి
గోపాలస్వామికృపను గుణసాగరుఁడై
దీపించె సాధుజనర
క్షాపారీణప్రభావ సామ్రాజ్యమునన్.

శా. శ్రీకాంతాంఘ్రిసరోజభక్తినిధియై శ్రీవ
త్శ్లోకుండై బహుధర్మకార్యపరుఁడై సుశ్రే
రాకాచంద్రసమానకీర్తియుతుఁడై రా
లోకుల్మెచ్చగ హెచ్చెబేరన్నృపుఁడుల్లోక

గీ. అగ్రజన్ములయందు నిజాగ్రజన్ము
లందుఁ గడుసముద్రుఁడై పేరుఁ జెందెనార
రామచంద్ర నరేంద్రు గారాపుసుతుఁడు
రమ్యగుణశాలి రఘునాథ రాజమౌళి.

గీ. తిమ్మనృపరామచంద్రు ధాత్రీవిభునకు
బుత్రులిద్దరు త్రిభువనాద్భుత చరిత్రు
లందుఁ బెద వేంకటాద్రి రణార్జునుండు
విష్ణుసమవిక్రముఁడు చిన వేంకటాద్రి.

గీ. పేరభూపాలమౌళికిఁ బ్రియతనూజుఁ
డైన చినజగ్గనృపతికి సూనుఁ డగుచుఁ
బేరుగాంచెను దమతాత పేరుపూని
పేరభూపతి వితరణసౌరశాఖ.

శా. ఆపేరప్రభునందనుండు రిపుబాహాగర్వ నిర్వాపణ
వ్యాపారాభిరతుండు కర్ణశిబిదుగ్ధాంభోధివిశ్రాణనా
టోపక్షేపకనిత్యదాన మహిమాఢ్యుండాదిగర్భేశ్వరుం
డాపూర్ణస్థిరకీర్తి జగ్గవసుధాధ్యక్షుండు దండిలన్.

వ. ఇది శ్రీపేరరాజచంద్రుని సంతతిక్రమంబు. ఇటమీఁదఁ
పెదవేంకటపతిరాజు సంతతిక్రమంబెట్టిదనిన.

క. పెదవేంకట భూవరునకు
సుదతీమణియెల్లమకును శౌరవరేణ్యుం
డుదయించెఁ బుత్రుఁడు జగ
ద్విదితుఁడు పినబాపిరాజు తేజము వెలయన్.

గీ. ప్రకటయశుఁడగు పినబాపరాజసుతులు
రామభూపాలుఁడును వెంకటభూమిపతియు
బాపిరాజును శాశ్వత భాగ్యనిధులు
వారలకు వారలేసాటి వసుధలోన.

గీ. పుణ్యమతి చినవెంకట భూవరునకు
శుభచరిత్రుముమ్మప్పకు సుతుఁడుపుట్టె
శత్రుమర్త్యాగ్రపర్వత శాంతిహేతు
హేతిశతకోటిజగ్గరాజేంద్రుఁడనఁగ.

గీ. జగ్గనృపసుతుల్ వెంకటజనపతియును
ఘనుఁడు మంగళగిరిరాజు వినయశాలి
బొజ్జవెంకన్నయును కృష్ణభూభుజుండు
చాలవినకరిఁగాంచిరి జగములోన.

వ. అందు.

క. వడిగల గుర్రపురౌతుల
బొడిచెను గోపాలరాజపుంగవునెదుటన్
గడుపేరుగాంచె నళిక
వ్వడివలె వేంకటవిభుండు వరశౌర్యమునన్.

గీ. విక్రమార్కుండె సాహసవిభవయుక్తి
ధరణిరెండవకర్ణుఁడె దానశక్తి
విజయుఁడే కృష్ణచరణారవిందభక్తి
జగ్గనృపువెంకటక్ష్మాజానిభళిరె.

చ. పులిఁగనుగొన్న జింకగమిపోల్కి మహాభయకంపితాంగులై
తొలఁగుదు రాహవక్షితిని దుష్టవిరోధివరూధినీపతుల్
బలవదహీంద్రసన్నిభ కృపాణభయంకరవత్సవాయమున్
గళగిరిరాజపుంగవుని గాంచి నిరస్తసమస్తధైర్యులై.

గీ. బొజ్జ వెంకన్నగారికి నిజ్జగమున
సాటియగుశౌర్యశాలి కిరీటియొకఁడు
కృష్ణనృపతికి రిపుగజకేసరికిని
భీమసేనుండె సాటిసంగ్రామమహిమ.

గీ. భాగ్యసహితులు వెంకటపతిభునిసుతులు
శ్రీజగన్నాథధరణీశశేఖరుండు
ఘనుడు వెంకటపతియు వెంకటపతియన
బరగు పెదమాళ్యరాజును బ్రోతసుతులు.

వ. అందును,

సీ. వ్యాఘ్రేశ్వరస్వామి వరదుడై కృపతోడఁ
దోడమాటాడు నేప్రోవతోడ
మాళూరుదళపద్మనీలాబ్జకోటుల
పారునిబూజంచె నే ధరణిభర్త
మృష్టాన్నసత్రింబులీశ్వరప్రీతిగాఁ
గల్పించెనేరాజు కాశిలోన
గజవాజిరత్న సంఘములిచ్చి దేశాధి
పతులు సేవింతు రేభాగ్యవంతు

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

నతఁడు ప్రతిదినవిహితదానాదికంబు
పూరసముదయసంయోగభూరివర్ధ
శార్ణవుఁడు వేంకటక్షితీంద్రాగ్రసుతుఁడు
పొగడఁదగు వత్సవయ జగ్గభూవరుండు.

సీ. పరిపూర్ణజలపద్మపద్మాకరంబులుఁ
దవ్రించె బెక్కులు తగినయెడల
యోజనవిస్తారయుత బహుఫలవృక్ష
వాటికల్నిర్మించె వసుధనెల్ల
అలిసదావృత్తి గొల్లలమామిడాడలో
నిల్పి తైర్థికులను నెమ్మిఁ బ్రోచె
రాజమహేంద్రపురంబున ద్వాదశీ
భోజనసత్రంబు బొంకపఱచె
మఱియును బుల్లేటికుర్తిలో మంటపములు
గోపురంబులు శివునకు ధూపదీప
సకలభోగోపచారముల్సంఘటించె
ధన్యుఁడగు వత్సవయజగ్గధరణివిభుఁడు.

ఉ. సాహసవిక్రమార్కుఁడని సర్వనృపాలురుఁబ్రస్తుతింప ను
త్సాహముఁబూనికార్యములు జక్కఁగదిద్దినిజాముచేత స
ద్వాహనభూషణాంబరసువస్తుతతుల్బహుమానమందె శే
షాహినుతింపఁగావలె సహస్రముఖంబుల జగ్గభూవరున్.

చ. కవికులసార్వభౌముఁడనఁగాఁదగు నేనుగలక్ష్మణార్యుచే
ధ్రువచరిత్రప్రబంధము బుధుల్వినుతింపఁగనందిభోగభూ

గ్భవనమహాసుఖానుభవకారణమైనయశంబుగాంచె వా
సవవిభవుండు వత్సవయ జగ్గనృపాలుఁడు సద్గుణోన్నతిన్.

గీ. ఇలను శాస్త్రోక్తమగు ధర్మమెంతకలుగు
నంతయును సంగ్రహించి మహాధనంబు
పగిది సుగాత్రిణములనించి పదిలపఱచె
జగ్గశౌరికి సాటియె జగతి నృపులు

క. కడలి పెనువలునఁదాల్చిన
పుడమికి నొడయుఁడగు తిమ్మభూపతికెపుడున్
గుడిభుజమై వర్తించెను
కడుధన్యుఁడు జగ్గరాజు ఘనభాగ్యమునన్.

ఉ. బుద్ధిని రూపసౌష్ఠవవిభూతిసమృద్ధిని మంత్రనీతిసం
సిద్ధిని దండ్రితోసముఁడు శేషునితోసముఁడంబుశోక్తులన్
యుద్ధనిరూఢిపార్థసముఁడూర్జితకీర్తివహించెమేల్భళీ
రుద్ధగుణుండు వెంకటపతీంద్రుడు కారణజన్ముఁడిమ్మహిన్.

వ. అతని సోదరుండు.

సీ. బంధుసముద్రుండు బలబలభద్రుండు
విజ్ఞాననిలయుఁడు విదితనయుఁడు
గురుభక్తిపూర్ణుండు వరదానకర్ణుండు
విబుధరక్షణవతిఁ విమలకీర్తి
శేముషీఫణిరాజు కామినీరతిరాజు
సుస్థిరాయుర్వృద్ధిసూక్ష్మబుద్ధి

కాంతిసుధాసూతి ఖడ్గహతారాతి
యఖిలార్థవేది విద్యావినోది
యనుచు బుధరాజి బాంధవు లనుదినంబు
దనగుణంబులు వర్ణింపధరణియేలె
వత్సవయ వెంకటకృష్ణమావరుని సుతుఁడు
ప్రణుతరుచిహేళి పెరుమాళ్ళ రాజమౌళి,

గీ. వత్సవాయ జగన్నాథవసుమతీశు
ననుగు పట్టపుదేవియై యతిశయిల్లె
హరికి సిరివలెహరునకుగిరిజవోలె
రమ్యసద్గుణనికురంబ రంగమాంబ.

సీ. ఆరంగమాంబామహాదేవికిని వత్స
వయ జగన్నాథ భూవల్లభునకు
వెంకటేశ్వరకృపావిభవంబుచే సంభ
వించిరిసుతులు ప్రవీణమతులు
వినుతవాక్ఛ్రేణిరాజు వెంకటపతిరాజు
రారాజు వెంకటరామరాజు
పండితేంద్రస్తోత్రపాత్రమహాధైర్య
గిరిరాజు వెంకటకృష్ణరాజు
బ్రహ్మవిష్ణుమహేశ్వర ప్రతిమలనఁగ
నలవసంతజయంత సుందరులనంగ

...గినపుణ్యులుమానవోత్తమశరణ్యు
లానతన్నృపప్రవర్ధనుల్ దానఘనులు.

వ. అం దగ్రజుండు.

చ. కరుణకుఁ బాదు విష్ణుపదకంజయుగస్థిరభక్తి కాశ్రయం
బురుతరనీతికి న్విడిది యూర్జితకీర్తికిఁ బట్టుఁగొమ్మ భూ
సురులకు వజ్రపంజరము శోభనసంపదకెల్లఁ గేళిమం
దిరము భళీ రెవెంకటపతి ప్రభురత్నము రాజమాత్రుఁడే.

ఉ. ఆయన సోదరుండు వసుధామరవాంఛితవస్తుదానరా
ధేయుఁడు సత్కవీశ్వర విధేయుఁడు సంగరరంగశౌర్యగాం
గేయుఁడు పాతక ప్రవరగేయుఁడు వెంకటరామభూవరుం
డాయతసాహితీ గసపరాయణుఁ డద్భుతశీలుఁ డెన్నఁగన్.

శా. ఆరాజద్వయి సోదరున్ రిపునృపాహంకారవిస్ఫూర్తమో
వారచ్ఛేదనజాగ్రదుగ్రతమ గుర్వారప్రతాపార్కున
జ్ఞారిస్వర్గతరంగిణీ నసునఖ్యాపూత లోకత్రయున్
వీరు న్వెంకటకృష్ణరాజు ననఘున్ వేమారు నెన్నందగున్.

సీ. శ్రీకృష్ణుఁ డీధరిత్రీజానిదీనికి
సంభృతా చలుఁడౌట సాక్షిగాదె
విజయుఁడీ మేదినీభుజుఁడు దీనికినర్జు
ననమాఖ్యుఁడౌట మానంబుగాదె
దేవేంద్రుఁడీ రాజు దీనికి రిపుబలా
ర్దనుఁడౌటయది నిదర్శనముగాదె

భానుఁ డీధారుణీభ ర్తదీనికి సార
సహితుఁడై యుంట సూచకముగాదె
యనుచు విద్వాంసు లూహింప నధిక ధైర్య
చావనై పుణ్యభోగ పరితాపములను
వెలసె శ్రీవత్సవయ జగ్గవిభునిసుతుండు
జిష్ణువిభవుండు వెంకటకృష్ణవిభుఁడు.

శా. జ్యోతిష్కుల్ హయ వైద్యశాస్త్రకుశలుల్ సాముద్రికుల్ [శాబ్దికుల్
శ్రోత్రుల్ గానకళావిదుల్ గొలువగా సర్వోరిభూనాయకుల్
జేతుల్ఫాలములందు జేర్చి పరిణతుల్సేయంగఁ గొల్వుండువి
ఖ్యాతి న్వేంకటకృష్ణభూవరుడు భోజాధీశుచందంబునన్.

సీ. నలినసంభవుని పైదలివేణికాభరం
బునబొండుమల్లియ పూవుదండ
కనకాచలేంద్రచాపునిమనోహరగళ
స్థలమున నిర్మలస్ఫటికసరము
చలువరాయని సువిశాలబాహాంతర
తనమున నాణిముత్యాల పేరు
భోగిగిరవుజడదారివల్లకిమీఁద
లాలితధవళ నిచోళకంబు
నగుచు నాత్మీయకమనీయయశము గొనుచు
తత్తదుచిత దేశపరిష్కార యుక్తి మెఱయ

వసుధ పాలించె శ్రీవత్సనాయకులాబ్ధి
చంద్రుడైన వెంకటకృష్ణజనవిభుండు.

క. ఆటునిటుంబో నేరకసం
కటపడి విధిదూరి పూరిగరతురురణాలం
పటుభటులు వత్సవయవెం
కటకృష్ణుని చేతిహేతిఁ గనుఁగొనభీతిన్.

క. అవెంకటకృష్ణధరి
త్రీవిభుఁడువరించె సుందరీదేగిని ల
క్ష్మీవారిరుహాదళాక్షిని
శ్రీవిష్ణువు మోదమున వరించినకరణిన్.

ఉ. పంకజమిత్రతేజులుఁ గృపాపరిపూర్ణులు సుంగరాంబకున్
వెంకటకృష్ణశౌరికి జనించిరి పుత్రులుయుద్ధరంగని
శ్శంకులు శత్రుభైరవలసద్బిరుదాంకితులు రమ్యరూపమీ
నాంకులుజగ్గరాజనుగుణాఢ్యుడు రాఘవరాజచంద్రుడున్

వ. అందు,

చ. గెలుపులగుత్తి దిగ్విదితకీర్తిసుమంబులపొత్తి కూళరా
దళములకంఠపాళియును తామరకున్మదహస్తిదాయులన్
బలిగొనుమిత్తిద్వేట్తిమిరపంక్తికి భాసిలుదీపవత్తిని
శ్చలగుణవృత్తివత్సవకుజగ్గనృపాలునికత్తిమేల్బళీ.

ఉ. ముగ్గురువేలుపుల్దనరుమూర్తులుగాఁగ జగన్నిదానమై
యగ్గలమై చెలంగు నిగమార్థమెఱింగిన పుణ్యవర్తికిన్

దిగ్గజతుల్యమూర్తికి సుధీనుతకీర్తికి వత్సవాయ శ్రీ
జగ్గనృపాలచంద్రునకు శాశ్వతధర్మము గల్గెనెన్నఁగన్.

క. నటనవటుధూర్జటిజటా
కటాహారట దమరతటిని కావిచిఘటా
స్ఫుటరుచులు వత్సవయ వెం
కటకృష్ణుని జగ్గరాజు ఘనతరకీర్తుల్.

క. ఆ జగ్గరాజుతమ్ముఁడు
భోజుఁడువిద్యల విరోధిపూజితపాదాం
భోజుఁడు భళిశ్రీరాఘవ
రాజువిరాజిల్లు నృపతిరత్నంబనఁగన్.

చ. నెలకొకమారు విప్రులకునిశ్చలభక్తిని రెండువేలకున్
పలకలమాన్నభక్ష్యఘృతపాయస ముఖ్యపదార్థకోటితో
మెలఁకువభోజనంబొసగు మిక్కిలిదక్షిణలిచ్చిమ్రొక్కుని
ర్మలతకీర్తి వత్సవయ రాఘవరాజు మహోన్నతస్థితిన్.

ఉ. బాహుబలంబుమీఱఁగ నబాబులతో నెదిరించియాహవో
త్సాహమువిస్తరిల్ల జయసంగతుఁడై పరదేశనాయక
వ్యూహముతల్లడిల్లఁగమహోన్నతిఁగాంచి సమస్తరాజ్యని
ర్వాహమొనర్చెవత్సవయరాఘవరాజునృపాలమాత్రుఁడే.

సీ. భాస్వత్తులాపురుషదానకమూర్తి యనఁబొల్చి
పరిఖ్యాతసహజసంపద దనర్చి
నిజధర్మసంప్రాప్తవిజయోన్నతివహించి
లేఖరాజాత్మజులీల గెల్చి

పరవాహినీశభీకరవిక్రమముఁ జూపి
హరిసహాయత శత్రునరుల నడఁచి
ధీరాభివంద్యపార్థివలక్ష్మితో నూని
యచలితగురుభక్తి నతిశయిల్లి
యాశ్రితుల బ్రోచు కౌశలంబధిగమించి
సకలసద్గుణమణిగలజలధి యగుచు
నెన్నవాఁ డాన్వయంబున వన్నెకెక్కె
బ్రకటబలశాలి రాఘవరాజమౌళి.

ఉ. స్నానము సంధ్యయు జ్జపము శంకరపూజన పాదపంకజ
ధ్యానము రామభారతకథామృతపానము విప్రపూజయున్
దానము ధర్మము ప్రతిదినమును మానక చేయుచుండు నా
రా నిజధర్మవర్తనుఁడు రాఘవరాజపురందరుండిలన్.

సీ. ఫలభూజవనములు బహుతటాకంబులు
దేవాలయంబులు దీర్ఘికలును
బ్రహ్మప్రతిష్ఠలుం బ్రతికార్తికారబ్ధ
భవ్యాజ్యలక్షదీపవ్రతములు
వ్యాఘ్రేశలింగసేవామహోత్సవములు
నిరతాన్నదానంబు గురుసపర్య
సజ్జలమార్గపానీయశాలావిని
ర్మాణంబు బుధబంధురక్షణంబు
మొదలుగా ధర్మములు జగద్విదితముగను
పెంచి తమతాతవలె సంగ్రహించె నౌర

వీర వేంకటకృష్ణభూవిభుని సుతుఁడు
వత్సవయ రాఘవక్షమావల్లభుండు.

గీ. వెంకటనృపాలతనయుండు వెంకటపతి
యనఁగఁదగినట్టి పెరుమాళ్ళమనుజభర్త
దాననిపుణులఁబంచనందనులఁ గనియెఁ
గల్పతరువులఁగన్న పాల్కడలికరణి.

వ. అందు.

చ. సురపతితుల్యభోగియగు జోగినృపాలుఁడు పంచబాణనుం
దరుఁడగు జగ్గరాజువదాన్యులలోపల నగ్రగణ్యుఁడౌ
తిరుపతిరాజు మేరునగధీరుఁడు పాపయరాజు సద్గుణా
భరణుడు వెంకటప్రభుఁడు భాసురకీర్తి వహిం చిరిమ్మహిన్.

వ. అందు.

చ. ఘనుఁడనిబుద్ధిమంతుడని గర్వమొకింతయు లేనిసజ్జనుం
డని కరుణాసముద్రుఁడని యాశ్రితభూసురబంధురక్షకుం
డని జనులెన్నఁగా గుణగణాకరుఁడై పెరుమాళ్ళ రాజనం
దనుఁడగుజోగిరాజుగడుధార్మికుఁడై విహరించెఁగీర్తులన్.

గీ. పలుకఁడనుచితంబుఁబరిహాసమునకైన
నిందచేయఁడరులయందునైనఁ
బరమధర్మమూర్తి పెరుమాళ్ల రాజు కు
మారుఁడైన జగ్గమనుజవిభుఁడు

సీ. అనిమొనలోనెదిర్చినవైరివీరుల
సమయించుచో ధనంజయుఁడనంగ

మానినీజనగణమర్మముల్ గరగించి
　　　　వలపించుచోఁ బచ్చవిలుతుఁడనఁగ
ననివారితముగఁ గోరినధనంబులు యాచ
　　　　కశ్రేణికిచ్చుచోఁ గర్ణుఁడనఁగఁ
బద్ధతిమీఱకసద్ధర్మవర్తియై
　　　　ప్రజలఁ బాలించుచో భరతుఁడనఁగ
సమయసముచితవర్తనచతురుఁడనఁగ
నఖిలరాజసభాంతరఖ్యాతిఁ గాంచె
వత్సనయ పెరుమాళ్ళభూవరునిసుతుఁడు
పూజితమురారి తిరుపతిభూపశౌరి.

ఉ. భావనచేసి శేషనగభర్తను గొల్వఁగ నేర్చుఁ జాలసం
భావనలియ్య నేర్చు రిపుపార్థివులన్ దళించ నేర్చు భూ
దేవతలన్ భజించి తగ దీవనలెప్పుడునంద నేర్చు నా
దేవుఁడుగాక శ్రీతిరుపతిప్రభురత్నము రాజమాత్రుఁడే

సీ. కొండంతపొడవగుగుడి సాంబశివునకు
　　　　రచియించె ధర్మవరంబులోన
శంభులింగమునకు సంతతోత్సవములు
　　　　సకలభోగంబులు సంఘటించె
నచ్చోటసర్వప్రజానంద మొనరించు
　　　　ఫలవృక్షవాటికాప్రతతులు నించెఁ
బదివేలుసహకారపాదపంబులు బ్రతి
　　　　పాటిచెంగట నిల్పి ప్రబలఁ జేసె

మధురసలిలతటాక నిర్మాణముఖ్య
ధర్మములొనర్చి నాచంద్రతారకముగ
వత్సవయ పెరుమాళ్ళభూవరునిసుతుఁడు
ప్రకటగుణశాలి పాపయ్యరాజమౌళి.

ఉ. లోభములేనిదాత కుశలుండగు ప్రోడ సదాన్నదానసం
శోభితుఁడైన పెద్ద రణశూరుఁడనందగు జాణ సద్యశో
లాభముఁజెందు మేటి శుభలక్షణముల్గలరాజు శాశ్వత
ప్రాభవుఁడైన వత్సవయ పాపయ రాజు కృతార్థుఁడన్నిఁటన్.

చ. పలుకుశిలాక్షరంబుదన భావము చందనశీతలంబుగా
నులలితమూర్తియైసుగుణశోభితుఁడై నిరతాన్నదాతయై
యిలఁగలభూసురోత్తములకెల్లను వేఁడుకతో ధనంబుఁగు
ప్పలుగనొసంగు వత్సవయ పాపయ రాజునమున్నతస్థితిన్.

ఉ. అన్నలకున్విధేయుఁడయి యన్నలకూబరునన్నలాధిపున్
బన్నగరూపుచే గెలుచుఁబ్రౌఢవిలాసుఁడనంగ భాగ్యసం
పన్నుఁడనం ప్రసిద్ధిగల పావనమూర్తిని మెచ్చవచ్చునా
మన్నవిభాలుఁడైన పెరుమాళ్ళనృపాత్మజు వెంకటప్రభున్.

వ. అందును.

క. తిరుపతినృపతికిజన్మిం
చిరివెంకటరామరాజుశ్రీమంతుండా
పెరుమాళ్ళ రాజుమిక్కిలి
నరసుమనారాయణాఖ్యజననాథుఁడున్.

౪. వెంకటరామన్నృపాలుఁడు
పంకజలోచనునికృపకుఁబాత్రుఁడురణ ని
శ్శంకుఁడుకాంతివిశేషమ్ము
గాఁకుండునై వృద్ధిఁబొందెనంచితకీర్తిన్.

౫. అమ్మహాత్మునితమ్ముఁడునమ్మియున్న
ప్రబలఁబోషించుఁబెరుమాళ్ళరాజశౌరి
యతనిసోదరుఁడైననారాయణావ
నీశ్వరుఁడు హెచ్చు భోగనురేశ్వరుండు.

౬. భాగ్యనిధియైన పెరుమాళ్ళపార్థివునకుఁ
దనయుఁడైనట్టి పాపయమనుజపతికి
సుతులుగల్గిరి వెంకటపతియుభాగ్య
శాలితిరుపతిరాజునుసాధుహితులు.

౭. ఆ వెంకటపతిభూపతి
భావజునకుసాటిరూపభాసురలీలన్
గావలసినవస్తువు భూ
దేవతలకునిచ్చుఁదిరుపతిప్రభుఁడెలమిన్.

౮. వెంకటరాజచంద్రునకునిశ్రుతకీర్తికిఁబుత్రరత్నముల్
బంకజనాభసత్కృపనుభాగ్యనిధుల్ జనియించిరార ని
శ్శంకులుమెచ్చఁగాఁదగినసద్గుణముల్గలవారలెవ్వఁడు
నొంకనివారుకృష్ణనృపపుంగవుఁడున్పెరుమాళ్ళశౌరియున్.

వ. ఇది వెంకటరాజేంద్రునిసంతతిక్రమంబు; ఇమ్మహాత్ముని సోదరుల సంతతిక్రమంబు వర్ణించెద.

క. మంగళగిరిరాజసుతుల్
సంగరనిశ్శంకమతులుజగ్గవిభుండున్
మంగళగిరిరాజునుదుచి
రాంగుఁడు వెంకటనృపాలుడనఁదగు వారల్.

వ. అందు.

గీ. దిగ్గజంబులరీతిదృఢబలవంతుడై
యగ్గలముగఁ బ్రబలె జగ్గరాజు
సంగరాంగణమునసవ్యసాచియనంగ
మంగళగిరి రాజుమహిమ గాంచె.

చ.గురువులయందుభక్తియునుగూళలయందువిరక్తియున్మహో
ద్ధురరణవీధిలోనదృఢచౌర్యగశక్తియు గల్గుధన్యుడై
సరసులుమెచ్చవత్సవయసత్కులగణ్యుఁడు వెంకటక్షితీ
శ్వరుడుసధర్మవర్తనుఁడువార్తకునెక్కెసభాంతరంబునన్.

గీ. ఆశితప్పఁడు సేయుఁడన్యాయచింత
వదలడెన్నఁడు పన్మార్గవర్తనంబు
బుణ్యుఁడని జనులందఱుపొగడ నెగడె
రాజమాన్యుండు వెంకటరాజఘనుఁడు.

వ. అట్టి వెంకటరామచంద్రునకుఁ దిరుపతివెంకటేశ్వరప్రసాదలబ్ధవిభవభాసురుండగు తిరుపతిరాజశేఖరుండును, సం

గర విజయరాజమాన్యుండగు మంగళగిరిరాజును, దిగ్గజసమాన బలవిశాలుండగు జగ్గభూపాలుండును, శృంగార విజితమకరధ్వజుండగు సింగమహీభుజుండును, మేరుభూధరధీరుండగు పేరనరేంద్రుండును, వియచ్చరవినుతమహానుభావుండగు బుచ్చిరాజును సంభవించిరందు,

చ. శరణనివచ్చువారలకు సత్కృపతో నభయంబొసంగు సం
గర మొనరించు వైరులనుఖడ్గముపాలుగఁజేసి శూరతన్
సరసులుగాని భూపతులజాడలు మెచ్చఁడు వత్సవాయశ్రీ
తిరుపతిరాజశేఖరుఁడు దేవసమానుఁడు సద్గుణోన్నతిన్.

సీ. పద్ధతిఁదప్పి దబ్బరమాటలాడఁడు
చెడుగులదనచెంత జేరనీఁడు
నీతిప్రవీణులై నగడినదొరలతో
గానిచేయఁడు మైత్రిఖలులతోడ
ననిలోనజోఁగని మొనకాండ్రనేకాని
కొలువుంచనొల్లఁడు కుటిలమతుల
నడుగుటకన్న నెక్కుడుధనంబేకాని
కొంచెమియ్యఁడు యాచకులకునెల్ల
నెంతఘనుఁ డెంతసజ్జనుఁ డెంతశూరుఁ
డెంతవితరణియని రాజులెన్న మెచ్చ
వత్సవయ వెంకటక్షితివరు వినుతుఁడు
ప్రకటగుణశాలి తిరుపతిరాయమౌళి.

చ. శరనిధిమేఱఁదప్పినను జంద్రుని చల్లదనంబుదప్పినన్
హరునివరంబుదప్పినను హాటకగర్భుని వ్రాఁతతప్పినన్
సురపతివ్రాలుదప్పినను సొంపువహించిన వత్సవాయ శ్రీ
తిరుపతిరాజశేఖరుని తిన్ననివాక్యముతప్పదెప్పుడున్.

మ. ఫలభూజంబులు దేవతాభవనముల్పానీయశాలావళుల్
విలసత్పూర్ణతటాకకూపవితతుల్ విప్రప్రతిష్ఠాదిని
ర్మలధర్మంబులు సేయుచున్ప్రజలసంరక్షింపుచున్ హెచ్చె ని
శ్చలభాగ్యోన్నతిఁగాంచె శ్రీతిరుపతిక్ష్మానాయకుం డెంతయున్.

క. గంగాతరంగహారిమా
తంగతురంగమభుజంగధరపుంగవసా
రంగాదులఁ బ్రహసించున్
మంగలగిరిరాజుకీర్తి మానితరుచులన్.

మ. ఇదుగో హెచ్చుగవత్సవాయకులజుండే కాంగవీరుండుదా
గదనక్షోణికివచ్చె జగధరణీకాంతుండు భేరీరవం
బిదిగో కర్ణకఠోరమై నెగడెదిక్కేదంచు విభ్రాంతులై
పదముల్ ద్రొట్రిలఁ బారి మేతురునిజప్రాణార్థులై శాత్రవుల్.

ఉ. సారవిహారి వత్సవయ జగ్గనృపాలుని పేరువిన్నచో
వైరినరేంద్రయోధు లనివారితభూరిభయాబ్ధిమగ్నులై
వారకతల్లడింతురట వారిగజంబులు వారిగుఱ్ఱముల్
నీరును మేఁతనొల్లవఁట నిద్రయులేదఁని వానికయ్యెడన్.

ఉ. మాన్యములిచ్చువిప్రులకు మత్తిలివచ్చినశత్రుకోటిదా
ర్జన్యమునిగ్రహించు గురుసజ్జన బాంధవులందుఁజాల సౌ

జన్యమువిస్తరించుసరసత్వము సత్వముగల్గు రాజమూ
ర్ధన్యుఁడు రాజమాన్యుఁడు వదాన్యుఁడు జగ్గనృపాలుఁడిద్ధరన్.

ఉత్సాహవృత్తము.

సంగరాంగణమున సవ్యసవ్యసాచియనికళిం
గాంగవంగమగధమాళవాది దేశపతిసభా
రంగములజనులునుతించఁ బ్రభవహించె నైరిసా
రంగసింహరాజు సింగరాజురాజమాత్రుఁడే.

చ. సలునకుసాటి రూపున ధనంజయుసాటి పరాక్రమంబునన్
గలువలరేనిసాటి మృదుకాంతిని గర్ణునిసాటి యీవిచే
బలరిపుసాటిభోగమునఁ బార్థివరత్నము వత్సవాయిస
త్కులజుఁడు పేరభూరమణకుంజరుఁ డెన్నికకెక్కెనన్నిటన్.

ఉ. బటువులు మేలుచౌకటులు పచ్చలపోగుల చంద్రహారముల్
గటకకిరీటవజ్రపతక ప్రముఖాభరణంబులుంబరి
స్ఫుటరుచిహేమచేలములుఁ బూనఁగ నేర్చి ననుందరాంగు వేం
కటనృపుపేరభూవరునిఁ గన్గొనఁగావలె వేయుగన్నులన్.

ఉ. కంటకులైన శాత్రవుల గర్వము సర్వము గ్రుంగఁజేసి ము
క్కంటిగళంబుపై నలుపుఁ గప్పఁగ జాలినశుభ్రకీర్తిచే
నింటికిఁ బేరుదెచ్చి కడు హెచ్చినధన్యుఁడు బుచ్చిరాజు తాఁ
గంటికి రెప్పచందమునఁ గాచు గదా ప్రజల నెల్లవేళలన్.

వ. ఏవంవిధబహుగుణప్రథితచరిత్రులైన వెంకటధాత్రీశ్వరుని
పుత్రులు చక్రవర్తులకరణిఁ బుణ్యమూర్తులగుచుఁ గీర్తిగాం
చిరందు.

గీ. సుగుణబలశాలికిఁదిరుపతిక్షోణిపతికి
సంభవించిరిసుతులు నిస్తంద్రమతులు
ఘనులువెంకటపతియు మంగళగిరిప్ర
భుండుసింగన్నయును బుచ్చిభూపతియును.

క. ఆయుష్మంతుడు విప్రవి
ధేయుఁడుగనకాచలేంద్రధీరుఁడువిమతా
జేయుఁడు వెంకటపతిభూ
నాయకుఁడభివృద్ధిఁజెందునరపతులెన్నన్.

క. మంగళగిరి నృపుడలమే
ల్మంగాకరుణా కటాక్షమహిమప్రాప్తిన్
రంగత్తురంగమదమా
తంగమహారాజ్య సంపదలవర్ధిల్లున్.

గీ. సింగరాజు ధనాఢ్యుడై చిత్రరత్న
భూషణాంబర ధారియై భోగసౌఖ్య
పుత్రపౌత్ర సమేతుఁడై పూర్ణవిభవ
భాగ్యములుగల్గివర్ధిల్లుఁ బ్రాభవమున

క. వినయము విద్యయుబుద్ధియు
ఘననీతియు కృపయు సత్యఁగలిమియుబలమున్
నెనరును గలిగినయశోవ
ర్ధనుఁడైవర్ధిల్లు బుచ్చిరాజునిరూఢిన్.

గీ. బొజ్జవెంకన్నగారికిఁ బుత్రుఁడైన
ఘనుడు వెంకటపతిరాజు. కాంతిరాజు

భోగమున రాజు విద్యచే భోజరాజు
చారుగాంభీర్యగుణముచే జలధిరాజు.

గీ. ఎన్నదగినట్టి బొజ్జ వెంకన్న గారి
తమ్ముఁడగు కృష్ణనృపతికిఁ దనయుఁడగుచు
బుచ్చిరాజు జనించెనా బుచ్చిరాజు
తోడనే పుట్టె సకలసద్గుణగణంబు.

చ. వసుచరితాది పూర్వకవివర్యవినిర్మితకావ్యమాధురీ
రసగుణభారతత్త్వము కరస్థితధాత్రిఫలంబుగా వడిన్
బొసఁగ నెఱుంగునే రసికపుంగవుఁడట్టివిశేష శేముషీ
లసితుఁ బుచ్చిరాజును గళాకుశలుల్ వినుతింపఁజెల్లదే.

మ. సదయస్వాంతులు బుచ్చిరాజమణికిన్ జన్మించి రాత్మోద్భవుల్
బెదతమ్మయ్యయుఁ గృష్ణభూపతియు గంభీరుండు జగ్గయ్యయున్
సుదతీమన్మథుఁడైన శ్రీతిరుపతిక్షోణీశ్వరుండున్ జగ
ద్విదితుండౌ పెరుమాళ్ళరాజును మహాధీయుల్ సుధీరక్షకుల్.

వ. అందు.

ఉ. ధారుణివత్సవాయి పెదతమ్మనృపాలుఁడు వారిరాశిగం
భీరుఁడు మేరుధీరుఁడు సమిజ్జయవిక్రమశౌర్యుఁడూర్జితా
చారుఁడు ధర్మనిర్మలవిచారుఁడు భాసురశుభ్రకీర్తి విస్
స్తారుఁడు యాచకాభినుతదానవిహారుఁడు రాజమాత్రుఁడే.

ఉ. ఆతని కూర్మితమ్ముఁడభిరామతినృపాతత గర్వపర్వత
వ్రాతవిభూతి శాతతరవారిశతారుఁడు పారిజాతజీ

మోతదధీచిఖేచర సమున్నతదానకళావిలాసవి
ఖ్యాతుడు కృష్ణభూవరశిఖామణివార్తకునెక్కెదిక్కులన్.

ఉ. గోవులఁగాచి గోపికలఁగూడిరమించి జగంబువారు మా
యావియనంగవర్తిలినయాదవకృష్ణుని కన్నమిన్న వి
ప్రావళినెల్లఁబ్రోచి నియమాన్వితుఁడై ప్రియసత్యభాషియై
శ్రీవిలసిల్లువత్సవయకృష్ణనృపాలుఁడు సద్గుణోన్నతిన్.

ఉ. రచ్చకువచ్చి శ్రీవిజయరామనరేంద్రుఁడు చేతఁబట్టి తా
నిచ్చిన హాటకాంబర సమీహిత ఘోటకభూషణావళుల్
హెచ్చినవేడ్కతోడనుకవీంద్రులకున్ బహుమానయుక్తిగా
నిచ్చులమేటి వత్సవయకృష్ణనృపాలుఁడు రాజమాత్రుఁడే.

క. ఆకృష్ణనృపతితమ్ముఁడు
శ్రీకరుఁడగు జగ్గరాజు సింహముకరులన్
ధీకొని భేదించుగతిన్
బ్రాకడరిపుసైన్య పతులబరిమార్చువడిన్.

క. ఆజగ్గరాజుతమ్ముని
తేజోబలవిజిత సకలదేశాధీశున్
భూజనసమ్మతుఁ దిరుపతి
రాజేంద్రునిమెచ్చవచ్చు రామునికరణిన్.

క. శ్రీకరుగుణరత్నాకరు
భీకరకరవాల రాహుపీడితసకలం
కాకార రాజమండలు
ధీకలితుని బొగడఁదరమె తిరుపతినృపతిన్.

గీ. అట్టితిరుపతినృపుతమ్ముఁడైనఘనుని
ధీరుపెరుమాళ్ళ భూవరుదివ్య తేజు
జూచియాచించువారికి.సులభముగ ల
భించుసన్నంబు షడ్రసోపేతమగుచు.

వ. ఇమ్మహాత్ముల సంతతివర్ణించెద.

మ. పెదతిమ్మయ్యకుసంభవించిరిగుణోపేతుల్ సుతుల్ కామినీ
మదనుండౌచినరాజశౌరియునుశ్రీమంతుండులక్ష్మయ్యయున్
సదయస్వాంతుఁడు వెంకటప్రభువు విశ్వాసార్హచారిత్రుల
భ్యుదితార్కప్రతిమాన తేజులుజగత్ప్రాజ్యుల్ యశోవర్ధనుల్

చ. స్తుతమహనీయమూర్తులు సుతుల్జనియించిరి కృష్ణశౌరికిన్
రతిపతిసుందరుండు పెదరాజయచంద్రుఁడు సద్గుణైక భూ
షితిఁడగు జగ్గరాజునృపశేఖరుఁడౌ రమణావనీశుఁడున్
క్షితిసురరక్షణార్థము సృజించెఁగదా పరమేష్ఠివారలన్.

క. తిరుపతిరాజు కుమారుఁడు
సరసుఁడు చండప్రచండ సాహసవరతుం
డరికరికేసరిబిరుద
స్ఫురితుండై జగ్గరాజుసొంపువహించెన్.

గీ. రాజమాన్యులు పెరుమాళ్ళరాజసుతులు
బుచ్చిరాజును దిరుపతి భూమిపతియు
దేజమున సూర్యచంద్రులతీరువారు
వార్తకెక్కిరి సకలభూవరులసభల.

వ. ఇవ్విధంబున మంగళగిరిరాజు, బొజ్జ వెంకటరాజు, కృష్ణభూపాలురసంతతి విస్తరిల్లుచుండె. ఇఁటమీఁదఁ జినప్పల క్షోణీకాంతుని సంతతి వర్ణించెద.

ఉ. అంబుజనాభతుల్యుఁడు చినప్పలరాజపురందరుండు దు
గ్ధాంబుధికన్యబోలిన మహానుచరిత్రిమలచ్చమాంబ నం
దంబుగ బెండ్లియై ఘనవదాన్యులఁబుత్రులఁగాంచె రాజ్య భా
రంబు వహించుజగ్గనృపు రమ్యగుణాకరు రామభూవరున్.

వ. అందు.

చ. ఘనుఁడతఁడెంత దాతలకుకవ్వడి యెంతరణప్రచండుఁడా
మనసిజుఁడెంతసుందరుఁడుమన్మథశాసనుఁడెంతధ్వనియా
ధనపతియెంతవిత్తనిధి దానవినోది చినప్పలయ్య నం
దనునిమహానుభావు నతిధార్మికు జగ్గనృపాలునెన్నచోన్.

ఉ. రాయపరాయచంద్రుఁడుధరాయువతీప్రియవరనుండు గాం
గేయసమాన విక్రముఁడు కీర్తివితానసితాభ్రలిప్తది
జ్ఞాయకనాయికా జనఘనస్తన మండలుఁడభ్రనిమ్నగా
తోయవినిర్మలాత్ముఁడతిదోర్బలశాలికుతింపఁగాఁదగున్.

ఉ. శ్రీవరిపూర్ణు లార్యనుతశీలురు జగ్గనృపాలునందనుల్
భూపతులెన్న వైభవముఁబూనిరి శ్రీనరసింహుఁడున్ జగ
ద్వ్యాపకకీర్తియప్పల నరాధిపుఁడున్ బుధకల్పశాఖల
క్ష్మీపతిరాజచంద్రుఁడును సింధుపరీత మహీతలంబునన్.

క. అందు నరసింహనృపతికి
నందనులుదయించి సజ్జనప్రియులై పే

రొందిరి జోగినృపుఁడు గో
విందకృపాపాత్రుఁడైన వెంకటపతియున్.

వ. ఆజోగిరాజునకు నసమానశౌర్యసంపన్నుండు నర
సరాజును, బచ్చవిల్లునికన్నఁ బ్రసన్నదనంబున నెన్నంబడగిన
లచ్చిరాజును, భీమసంగ్రామసముద్దామస్థేమవిశాలుండు రా
మభూపాలుండును, నెమ్మనమ్ములం దనవాక్యమ్ములిమ్ముగా
నమ్మిన జనమ్ముల నెమ్మింబ్రోచు తిమ్మరాజును, వైష్ణవా
రాధనవర్ధిష్ణుండు కృష్ణనరనాథుఁడును సంభవించి,పాంచజన్య
ధరుని పంచాయుధంబులకరణిఁ బ్రపంచరక్షణోద్యోగంబు
నందు వర్తించిరి. అంతనగ్రజుండగు నరసనరనాథునకు నిశ్శంక
బిరుదాంకితుండైన వెంకటప్రభుండు ప్రభవించె. లచ్చభూ
పతికి సర్వసర్వంసహాధూర్వహుండైన సర్వనృపాలుండుదయిం
చె. రామభూమీశ్వరునకు సముద్రీర్ణవితరణాకర్ణుండైన కర్ణ
ధరణీకాంతుండు జనియించె. తిమ్మరాజేంద్రునకు హరిహర
హిరణ్యగర్భులకైనయైన బాపిరాజ, జోగిరాజ, వెంకటరాజు
లు ప్రాదుర్భవించిరి. కృష్ణమనుజాధీశ్వరునకు నిరాతంక నిరం
కుశనిష్కళంక చరిత్రుఁడైన వెంకటపతిధరిత్రీకళత్రుండవత
రించెనంత.

గీ. రాజపూజితుఁడగు జోగిరాజుతమ్మఁ
డైన వెంకయ్యకు జనించిరాత్మభవులు
భాగ్యవంతులు వెంకటపతియు రామ
కృష్ణుఁడును విష్ణుకృపను వర్ధిష్ణులైరి.

గీ. అందు వెంకటపతిరాజ నందనుండు
ఘనుఁడు రామయ్య లోకవిఖ్యాతిగాంచె
నతతిపౌత్రమును గర్భనిపౌత్రమునొక్క
తీరుదనిధీరజనులు నుతింతురెలమి

సీ. రామకృష్ణక్షోణిరమణునిపుత్రులు
ధరవినిశ్చలబుద్ధి తిమ్మరాజు
సరసాగ్రగణ్యుండు జగ్గభూపాలుండు
రమణీయమూర్తి రాజనృపతి
బలశాలి వెంకటపతిమానవేంద్రుండు
క్రూరవైరివిదారి గోపశౌరి
గురుభక్తినిపుణుఁడు తిరుపతిస్వామిభక్త
కరుణాంబునిధి రామధరణివిభుఁడు
సప్తకులశైలధీరులు సప్తజలధి
సదృశగంభీరహృదయులు సాధుహితులు
బంధుజన సమ్మతులు విప్రభరణచతురు
లగుచువిఖ్యాతిఁగాంచిరిజగతియందు.

గీ. వత్సవాయచినప్పలవసుమతీశు
తనయుఁడగుజగ్గనృపతికిఁ దనయుఁడైన
యప్పలయ్యకుమారులు మెప్పుగనిరి
పద్మనాభుండు వెంకటప్రభువరుండు.

గీ. పద్మనాభునిపుత్రులు భాగ్యనిధులు
నరసనృపమౌళియప్పలధరణివిభుఁడు

జగ్గరాజును బెరుమాళ్ళుసకలబంధు
జనులపాలింటికల్పవృక్షములువారు.

వ. అందు.

ఉ. సన్నుతకీర్తియప్పనృపచంద్రునిపుత్రులు ధైర్యశాలిసీ
తన్నయు వెంకటక్షితిపుఁడాశ్రితసేవధిపద్మనాభుఁడు
న్యన్నయభూవరుండునరసన్నయు వేదసమానమూర్తియై
వన్నెయు వాసియుంగలిగివార్తకునెక్కిరిభాగ్యసంపదన్.

గీ. జగ్గరాజమణికి సత్పుణ్యశాలికిఁ
బద్మనాభరాజు ప్రభవమొందె
పేరుఁబెంపుగల్గి పెరుమాళ్ళరాజ
పుత్రుండు వెంకటప్రభుండువెలసె.

క. ఘనుఁడగు నీవెంకన్నకుఁ
బిన తాతయనంగ మిగుల పేరెన్నికఁగాం
చిన వెంకటనృపతికిఁ
దనయుండగు బుచ్చిరాజుతద్దయుఁదనరెన్.

గీ. బుచ్చిరాజేంద్రునకు జోగిభూపతియును
దిరిపతియు వెంకటపతి ధాత్రివిభుఁడు
సుతులుముగ్గురుపుట్టిరి సుకృతయుతులు
వారిసౌజన్యమెన్నఁగావశముగాదు.

వ. ఇటమీఁదజినప్పలరాజేంద్రుని ప్రథమపుత్రుండగు జగ్గ

భూపాలుని తృతీయకుమారుండైన లక్ష్మీపతిమహీవల్ల
భుని సంతతి క్రమంబు వర్ణించెద.

క. సుతుఁడుద్భవించెలక్ష్మీ
పతిరాజేంద్రునకు రాయపప్రభురత్నం
బతనికిఁ బుట్టిరిలక్ష్మీ
పతిరాజునుగృష్ణనృపుఁడు బహుధర్మాత్ముల్.

క. లక్ష్మీపతిరాజ సుతుల్
సూక్ష్మమతుల్ తిరుపతియును శుభగుణలక్ష్మీ
లక్షుఁడు జగ్గయ్యయు సక
లక్ష్మాపతిపూజ్యులధికలావణ్యనిధుల్.

వ. తిరుపతిభూపాలునకుఁ దిరుపతి వెంకటేశ్వర వరప్రసాదం
బున విశంకటనిరాంతకశుభ విభవుండగు వెంకటమనుజేం
ద్రుండుబుట్టె. ఇటమీఁద జినప్పలజగతిమండలేశ్వరునకు
రెండవ పుత్రుండైన రాయపనరాధిపతి సంతతివర్ణించెద.

సీ. రాయపధారుణీరమణేంద్రునకుఁ బుట్టె
నప్పలనరనాథుఁడనఁగ సుతుఁడు
ఘనుఁడాన్నృపాలునితనయుండు రాయప
ప్రభుఁడాయనకు దిమ్మరాజుపుట్టె
నమ్మహాత్ముని పుత్రులధికశూరులుజగ్గ
రాజు రాయపరాజు రాఘవుండు
వరసమున్నతకీర్తి నరసరాజును జిన
రాఘవుండును గుణరత్ననిధులఁ

వార్త కెక్కిరివంశపావనులనఁగ
వసుధనిటునలె శ్రీవత్సవాయతిప్ప
రాజసుతుఁడైన శ్రీజగ్గరాజచంద్రు
వంశముభివర్ధమానమై వన్నెఁగాంచె.

క. తేజముమీఱ వత్సవయ తిప్పమహీశుని సింగరాజుఘో
రాజిని కుండలీకృతశరాసనుడై శరవృష్టివిద్విష
ద్రాజగణంబుపై గురియఁ దామరచూలియుఁగుండలించున
వ్యాజవిరోధిఫాలలిఖితాయతజీవిత వర్ణపఙ్క్తులన్.

చ. ఘనతరకీర్తి సింగమహికాంత శిరోమణికిన్ సమస్తస
జ్జనవినుత వర్భావగుణశాలినియౌ తగుకృష్ణమాంబకున్
దనయులు సంభవించిరి నితాంతవదాన్యుఁడుగోరుకొండరా
జునువిజయోపమాన రణశూరుఁడు జగ్గనృపాలచంద్రుఁడున్.

వ. అందు.

ఉ. అవ్వనజారివంశనిలయంబగుకొండ సమంబుకీర్తికిన్
గవ్వఁపుఁగొండసాటి రిపుకాండపయోధిమథించుశక్తికిన్
మవ్వపుఁబైఁడికొండ యుపమానము రత్నసమృద్ధికన్యులీ
డెవ్వరుకోరుకొండ మనుజేంద్రుని సద్గుణయుక్తికిమ్మహిన్

చ. సిరిగలవాఁడనంచుఁ దనచేసిన శాసనలేఖభూపతుల్
శిరములఁబూనిరంచు ధనసేవధిపూర్ణతరంబు లాత్మమం
దిరములటంచు గర్వము మదిం జొరనీయఁడు సింగ ధారుణీ
శ్వరునిసుతుండు వత్సవయజగ్గనృపాలుఁడు ధన్యుఁడేకదా.

వ. అందు.

మత్తకోకిల.

కోరుకొండనృపాల శౌరికిఁ గ్రూరవైరివిదారికిన్
ధారుణీజనగణ్య పుణ్యకదంబ యానరసాంబకున్
భూరికీర్తులు ధర్మమూర్తులు బుట్టి రిద్దఱునందనుల్
వీరసింహులు సింగరాజును వెంకటాద్రినరేంద్రుఁడున్.

వ. అందు.

క. సింగసరపుంగవునకు ర
మాంగనకైన వెంకమాంబకుఁ దనయుల్
సంగరవిజయులు సదయుల
సంగలిగిరి వెంకటాద్రి నరసింహనృపుల్.

చ. అనఘులు వెంకటాద్రికి దయాంబునిధుల్ జనియించి రాత్మజుల్
సనయులు గోరుకొండమనుజప్రభుఁడున్ కుటిలారిగర్వభం
జనుఁడగు సింగభూపతియు శారదనీరదనారదస్ఫుర
ద్ఘనయశుఁడై నసంగమహీకాంతుఁడు విశ్రుతిగాంచిరిమ్మహిన్.

వ. అందు

మత్తకోకిల.

న్యాయశీలుఁడు సింగశౌరికి నందనుం డుదయించె నా
రాయణాంశము నన్మహీజనరక్షణార్థము వీరనా
రాయణప్రభుఁ డాశ్రితద్విజరాజపోషకుఁడుగ్రకా
క్షేయకప్రహతారిసైన్యుఁడు శ్రీసమంచితరాసుఁడై.

వెంకటాద్రికిఁదమ్ముఁడై విదితుఁడైన
నారసింహుని పుత్రులు ధీరమతులు
రామభద్రుఁడు వెంకటరాజనంగ
ఖ్యాతిఁగాంచిరి రామలక్ష్మణులరీతి.

. ఆరామభద్రనృపతికి
శ్రీరాములకరుణచేఁ బ్రసిద్ధులుపుత్రుల్
ధీరులుగలిగిరి జగ్గ
క్ష్మారమణుఁడు నరసరాజునరసాగ్రసరుల్

. ఆజగ్గరాజుగారికి
తేజోనిధిరామరాజు ధీరుఁడుపుత్రుం
డైజనములు వినుతింపఁగ
రాజైసిరిగాంచె సకలరాజులుమెచ్చన్.

. నరసమానపరాక్రమస్ఫురణగల్గు
నరసనృపతికి వెంకటేశ్వరులకరుణ
సంభవించిరి పుత్రులు జగ్గరాజ
చంద్రుఁడును జోగిరాజును చతురమతులు.

ఉ. అక్షరపక్షపాతము సమంచితమంత్రవిచారరూఢియుం
దక్షతయున్ బ్రతాపమును ధైర్యము శౌర్యముఁ బ్రజా
రక్షణశీలమున్ సమరరంగజయంబును గల్గుమేటి వ
ద్యాక్షుఁడువత్సవాయ నరసాధిపుజగ్గనృపాలుఁ డెన్నఁగాన్.

ఉ. కయ్యఁపుగెల్పు నేరుపునఁగవ్వడితో సరివచ్చుజోడయా
తియ్యనివింటిమొంటరికిదీఁటనఁజాలినసుందరుండయా

నెయ్యులకున్ విధానమయి నీతివహించిన వత్సవాయజ
గ్గయ్యనృపాలుఁడద్భుతగుణాఢ్యుఁడయా నృపకోటిలోపలన్.

గీ. అతనితమ్ముఁడు ధైర్యహేమాద్రిరాజు
జోగిరాజుప్రకాశించె సుజనహితుఁడు
తద్గుణంబులు లెక్కింపఁదరముగాదె
నాల్గుమోములుగలిగిన నలువకైన.

క. ఘనుఁడగు జగ్గనృపాలుని
తనయులు వర్ధిల్లి రధికదాతలుగులపా
వనుఁడగు వెంకటపతియును
జనసమ్మతుఁడైన నరసజననాథుండున్.

వ. ఇది కోరుకొండ భూమండలేంద్రుని సంతతిక్రమంబు.
ఇటమీఁద జగ్గరాజచంద్రుని సంతతిక్రమంబు వర్ణించెద.

గీ. కోరుకొండ మహారాజుకూర్మి తమ్ముఁ
డైన జగ్గవసుంధరాధ్యక్షునకును
రంగమాంబకుఁబుత్రుఁడై రాజ్యమేలె
నవ్యసురరాజు శ్రీగోపినాధరాజు.

చ. గజతురగాద్యసంఖ్యబల గర్వితచిత్తులమిత్త్రవైరిభూ
భుజులమహాజిలోదునిమి భూరిజయాభ్యుదయాభిరాముడై
గజపతిచేతఁగానుకలుగైకొనియెన్ మణిభూషణాంబర
వ్రజములుగోపినాధనృపవర్యుఁడవార్యపరాక్రమోన్నతిన్.

మ. అతిశూరుండగు గోపినాధ నృపుఁడశ్వారూఢుఁడైభండన
క్షితినుద్దండతమండలాగ్రము వడింజేబూనవిద్వేషి భూ

పతి రంభానలకూబరాంగనలకున్ భావ్యర్థసంపూచనో
ద్యత్సౌమ్యావామవిలోచనంబుగ సలున్ దత్పౌరుషం బెట్టిదో.
మ. వినయం బీతనిభూషణంబు ద్విజగద్విఖ్యాత దాతృత్వమీ
తనితోఁబుట్టువు సత్యవిక్రమ దయాదాక్షిణ్యధైర్యంబులీ
తని చుట్టంబులు సద్యశంబితని విత్తం బంచువర్ణించు స
జ్జనసంఘంబులు గోపినాథనృపమూర్ధన్యున్మహాధన్యునిన్.
క. రామునకు సీతవలె గుణ
ధాముసకున్గోపినాథధాత్రీరమణ
గ్రామణికిరాణియై సా
ధ్వీమణియగు నాగమాంబ తేజము నెరపెన్.
సీ. ఆనాగమాంబామహాదేవికిని గోపి
నాథభూమండలనాయకునకు
శౌరిచతుర్భుజచతురంశమున సం
భవించిరి పుత్రులు విశ్వహితులు
దేశమాన్యుండును జగ్గభూపుండును
విష్ణుతుల్యుఁడు చినవెంకటపతి
గాంభీర్యజలధి వేంకటకృష్ణభూపతి
మేరుధీరుండు కస్తూరిరాజు
ధరణిపాలించిరమరేంద్రధర్మరాజ
వరుణధననాథసములు దుర్వారవిభవ
సుకృతకరుణార్ద్రశోభితుల్ సురవరేభ
వామనాంజనరజసార్వభౌమునిభులు.

వ. అందు.

ఉ. నీతికిఁబట్టుఁగొమ్మ ధరణీసురభక్తికిమందిరం బుధ
ఖ్యాతికిజన్మభూమి శరణార్థిజనాళికివజ్రపంజరం
బాతతరాజ్యలక్ష్మికివిహారపదంబితఁడంచుభూపతి
వ్రాతము లెన్నజగ్గనృపవర్యుఁడు హెచ్చినిరూఢసంపదన్.

సీ. వసుధకువచ్చి యెవ్వరికైన వాంఛితం
బిచ్చునాసురభూజమింతనిసాటి
ఘనభావమొప్ప బంగరువానగురియంగ
నేర్చునా మేఘుఁడీనృపునిసాటి
యమరులకుభయపక్షములందు నొసఁగునా
చంద్రుఁడీధారుణీశ్వరునిసాటి
మథితుండుగాకసమ్మతితోడనిడియెనా
కలశాబ్ధియీగుణాకరునిసాటి
కాకభూజనఫలదుఁడై కలిత కనక
వర్షమైనిత్యవితరణవర్తియగుచు
సమ్మదంబుననొసఁగు విత్తౌఘయుజగ్గ
వసుమతీపతికెనవచ్చువారెవారు.

క. చినవెంకటపతిభూపతి
ఘనుఁడనగావిప్రతతికి ఘనముగవర్షా
శనములొసంగుచు ధాత్రీ
జనులఁగడుంబ్రోదిచేసెశరణంబగుచున్.

ఉ. యాత్రికులంబోవు వారికి సముత్తమవస్తుచయంబొసంగుస
త్పాత్రులకిచ్చు దానములు బ్రాహ్మణపూజలొనర్చు మాధవ
స్తోత్రము జేయు నిచ్చలు మనుస్థిరమానసపూజితాత్మమూ
ర్తిత్రయుండు వెంకటపతిక్షితినాథుఁడు ధన్యుఁడౌనన్నఁగన్.

మ. హరినామస్మరణంబు జిహ్వకు ముకుందాంఘ్రిద్వయధ్యానసు
స్థిరభావంబు నిజాంతరంగమునకున్ శ్రీనారసింహార్చ స
త్కారపద్మంబులకున్ విభూషణముగా ధన్యాత్ముఁడై విష్ణుత
త్పరుఁడై వేంకటకృష్ణరాజు ప్రబలెన్ బ్రహ్లాదుచందంబునన్.

సీ. వేదాంతవేద్యుండు విష్ణుఁడే పరతత్త్వ
మని నిశ్చయించిన యనఘమూర్తి
చూడ సర్వంచ విష్ణుమయం జగత్తని
విజ్ఞానయుక్తి భావించు ఘనుని
వరభక్తితో నద్వైవం కేశవాత్పరం
బని యన్యభజన సేయని మహాత్ము
ముక్తపరాంకుశప్రోక్తగాథాసుధా
నుభవంబు గల్గిన శుభచరిత్రు
వీరవైష్ణవసత్కథాచారనిరతు
సంతతద్వయమంత్రనిశాంతవదను
వత్సవయగోపినాథభూవరకుమారు
నృపులు మెత్తురు వెంకటకృష్ణఘనుని.

మ. హరియే దైవము విష్ణుఁడే పరతరుం డంభోజపత్రాక్షుఁడే
పరమధ్యేయుఁడు కృష్ణభక్తులె మహాపాత్రుల్ జగన్నాధవం

స్మరణంబే భవభేషజంబు గురుఁడే చక్రాయుధుండంచుఁ ద
ద్వరతన్వేంకటకృష్ణధీరుఁడనుసంధానంబు సేయున్మదిన్.

వ. అతనిసోదరుండు.

సీ. శ్రీపుట్టకొండలక్ష్మీనృసింహులకుఁ బ్రా
సాదంబుఁ గట్టించె శాశ్వతముగ
రూఢిగాలింగేశ్వరునకు మంటపములు
విరచించె బిరుదాంకపురమునందు
దానిచెంగట విప్రతతికగ్రహారంబు
దనపేరఁ గావించి జనులఁ గూర్చె
నచ్చోటఁ బూర్ణతోయంబగు లింగాల
చెఱువు ద్రవ్వించె నచ్చెరువుగాఁగ
వరసగొల్లలమామిడాడ చెంతఁ
జాతవనములు నిల్పె విఖ్యాతిమీఱ
వత్సవయగోపినాథభూవరునిసుతుఁడు
రమ్యగుణహారి కస్తూరిరంగశౌరి.

చ. ఇనజునికన్న మేటి దివిజేంద్రునికన్నను బెద్ద పార్వతీ
తనయునికన్న జాణ ధనదప్రియమిత్రునికన్నఁ బ్రోడ స
జ్జననుతదానభోగపటుశౌర్యవిభూతిగుణప్రసిద్ధిచే
ఘనతరకీర్తి వత్సవయకస్తురిరంగనృపాలుఁ డిమ్మహిన్.

వ. ఇందుఁ గృతిపతివంశవర్ణనానురూపంబుగా జగ్గరాజే

క. చినవెంకటపతిభూపా
లునిపుత్రుఁడు పద్మరాజులోకఖ్యాతిఁ దా
వినయము విద్యయు బుద్ధియు
ధనధాన్యసమృద్ధిఁ గలిగి శ్రద్ధయుఁబ్రబలెన్.

వ. ఆపద్మరాజునకుఁ బరమపవిత్ర చరిత్రులు నలుగ
పుత్రులుద్భవించిరి.

సీ. నరసింహచరణాబ్జపరిపూజనాసక్త
నరసాంతరంగుండు నరసరాజు
కుటిలచిత్తారాతిభటగర్వజీమూత
పటునమీరుండు వెంకటవిభుండు
నిచ్చ వేఁడినయర్థికిచ్చుతలంపుచే
హెచ్చిననెరదాత లచ్చిరాజు
రామదేవసహస్రనామపారాయణో
ద్ధామనిష్ఠాశాలి రామరాజు
కొమరుమిగులగు గాంభీర్యగుణముచేత
వారిరాసులతో సరివచ్చువారు
చతురుపాయపవీణులుసాధువిప్ర
రక్షకులనంగఁ బ్రబలిరి రాజమణులు.

చ. నరసనృపాలునందనులునల్గురు హెచ్చిరి వైరిరాడ
కరుఁడగు లచ్చిరాజు బుధకల్పమహీజము వీరరా
ద్వీరచితరక్షణవ్రతుఁడు వెంకటరాజును ధర్మకా
స్థిరుఁడగు పద్మరాజు నవిచిత్రపవిత్రచరిత్రులెం

కీ4 వ. అందు లచ్చిరాజునకు వెంకటపతిక్షితీశుండును, రామరాజును, తిప్పపతిభూవరుండును, జగ్గవిభుండును సంభవించిరి. అందగ్గవిభుండు,

ఉ. పంకజబంధుబంధురవిభాశుభవృందు ప్రచండశత్రురే
ఖాంకితసంకులాహవనిరంకుశవిక్రమశాలి పద్మసూ
సాంకురసుందరాస్యుఁడు సమస్తనుతిపాత్రుఁడు వాగ్విభితార్థకృ
ద్వేంకటభర్త వత్సవయ వేంకటపత్యవనీశుఁడైనఁ గాన్.

గీ. అతనితమ్ముఁడు సమరతంత్రార్జునుండు
దానకర్ణుండు శ్రీరామధరణిభర్త
విశ్వవిఖ్యాతకీర్తి విష్ణుమూర్తి
శత్రుపక్షవర్తి యనఁదగు సభలయందు.

ఉ. ద్వాదశియందు విప్రులకు రాగిఁజయంతతమ్ముతోఁ డశా
లోదనసూపశాకదధియోగ్యఫలంబులతోఁ డభక్ష్యభో
జ్యాదులతోఁడ భోజనము సాంగముగా సముఖాను ధన్యుఁడై
రాదొరసిన వత్సవయ రామనృపాలుఁడు దేవుఁడేకధా.

క. హరిభక్తి వత్సవయకులజ
సర్వసౌ కిక్కిరామ మంత్రి సంసక్తి మం
దిరమై శిరమై శ్రీరామచంద్ర సంసక్తి మం
దిరుపతిధరణీశ్వరుండు తేజముగాంచెన్.

క. ఆతిరుపతిపృథ్వీశుఁడు తేజముగాంచెన్.

సీ. క్షితిపక్షత్రవరుఁడు మానినీనుత సౌంద

ర్యాతిశయశాలి జగ్గమ
హీతలపతి సకలసుజనహితుఁడై పెంచెన్.

గీ. అందు రామనృపాల పురందరునకు
సుతుఁడు వెంకటపతి మహీపతిజనించె
నాయురారోగ్యవిభవ సౌఖ్యాభివృద్ధి
గలిగివర్ధిలు రఘురాముకరుణచేత.

వ. ఇది లచ్చిరాజు సంతతిక్రమంబు.

క. పేరమహీనాథునకుఁ గు
మారుఁడు జన్మించె రాజమాన్యుండతి గం
భీరుండు తమ్మిరాజు ము
రారికృపాదృష్టివలననధికుండయ్యెన్.

క. ఘనుఁడగు వెంకటనృపతికిఁ
దనయులు కొండ్రాజు నరసధరణీశ్వరుఁడున్
ధనకనక వస్తుచయవా
హనయుతులై వృద్ధిబొందిరైశ్వర్యమునన్.

గీ. పద్మరాజుతమ్మరాజులు భాగ్యనిధులు
రమ్యగుణశోభితులు జగ్గరాజు లచ్చి
రాజు బలభద్ర నరసింహరాజులధిక
శూరులనవార కెక్కిరి ధీరమతులు.

వ. ఇది నరసరాజు సంతతిక్రమంబు.

క. వెంకటభూపతి సుతుఁడు వి
శంకట నిజకీర్తి విజితశక్రేభకు రం

గాంకుంశు లచ్చిరాజు ని
రంకుశ విక్రముఁడు ప్రబల రాజులువొగడన్.

గీ. ఆగుణాఢ్యుని పుత్రుఁడు భోగశాలి
వెంకటపతి క్షితీశుఁడు వినుతిగాంచె
నతనికి జనించె జోగిరాజనఁగ సుతుఁడు
బుద్ధివాగ్విభవసర్జిత భోగిరాజు.

గీ. రాజకందర్పుఁడగు లచ్చిరాజుసుతులు
నెమ్మినమ్మంగఁదగు రాజుతిమ్మరాజు
కోపదృగ్జితరిపురాజు గోపరాజు
ధీరులై ఖ్యాతి నొందిరి సారభుజులు.

గీ. తిమ్మరాజు కుమారులు ధైర్యనిధులు
భామినీజనరతిరాజు రామరాజు
సరస సంగీతకుశలుండు నరసరాజు
రాజమాన్యుండు వెంకట రాజశౌరి.

ఉ. గోపనృపాలనందనుఁడు కూరకవిరోధినిరోధకుండు
శ్రీపతిమాననీయుఁడు సుధీగుఁడు క్షత్రియవంశధ
స్థాపనశాలి లక్ష్మినరస ప్రభుఁడాశ్రితవిప్రకోటికి
బ్రాపయి వత్సవాయకులపావనుఁడై విలసిల్లునె

వ. ఇది చినవెంకటపతిరాజు సంతతి. ఇతని
సోదరుఁడగు వెంకటకృష్ణభూపాలుని సంతతిక్రమంబు.

ఉ. పాలితధారుణీదివిజపాలికి వెంకటకృష్ణభూమిభృ
న్మౌళికి సంభవించిరి సమర్థులుపుత్రులు విష్ణువు

పాలనృపాలుఁడుస్ రిపువిభాలుఁడు కేశవరాయ శౌరియున్
శ్రీలలితాంగుఁడై నరసింహమహీపతియున్మహోన్నతుల్

వ. అందగ్రజుండు.

సీ. నీతిచే సౌజన్యరీతిచే శౌర్య వి
ఖ్యాతిచే నెగడిన ఘనుఁ డితండు
కీర్తిచే సుందరమూర్తిచేఁ గాంతివి
స్ఫూర్తిచే దగు మహాపురుషుఁ డితఁడు
శమముచే సంతతోద్యమముచే బాహువి
క్రమముచే విలసిల్లు రాజితండు
ధనముచే ధర్మవర్తనముచే విప్రవం
దనముచే వర్ధిల్లు ధన్యుఁడితఁడు
జయముచేతను వితరణోచ్ఛ్రయముచేత
ధరణిఁ బాలించనేర్చిన నరుఁడితఁడు
వీర వెంకటకృష్ణభూవిభునిసుతుఁడు
రాజమాత్రుండె గోపాల రాజమౌళి.

క. గోపాలరాజు మాళవ
నేపాళవరాళచోళ నిషధావంతీ
భూపాల పూజ్యుఁడగుచు మ
హీపాలన మాచరించె హెచ్చినమహిమన్.

సీ. తనమహారమ్య సౌందర్యంబు వీక్షించి
వనితలు మకరాంకుఁ డనుచు మెచ్చ

దన బాహువిక్రమోద్ధత వృత్తి దర్శించి
యరిసైనికులు పాఱెదనుచుఁ బెగడఁ
దనభువనాద్భుతౌదార్యంబు గన్గొని
యాచకుల్ సురభూజ మనుచుఁ బొగడఁ
గన నిశాతకృపాణ ధారఁజూచివిరోధి
జనపతుల్ యమజిహ్వయనుచుఁదొలఁగ
దన యశోమండలము గాంచి ధనదసఖుఁడు
వెండికొండ యటంచు భావించిచేర
వత్సవాయాన్వయమునకు వన్నెఁదెచ్చె
రమ్యగుణహారి కేశవ రాయశౌరి.

మ. హరిసేవాపగతంతుఁడై గురుపదాబ్జారాధనాసక్తుఁడై
పరకాంతాజనసోదరుండయరణప్రాగల్భ్యసేనానియై
నరసుండై ధరనేలె వత్సవయవంశశ్రేష్ఠుఁడై కీర్తిభా
సురుఁడై వెంకటకృష్ణధీరునరసక్షోణీశ్వరుండున్నతిన్.

వ. అంత.

క. కృష్ణాంశసంభవుఁడురో
చిష్ణుఁడుగోపాలరాజశేఖరునకువ
రిష్ణుండగుచినవెంకట
కృష్ణుఁడునుతుఁడుద్భవించికీర్తి వహించెన్.

క. కేశవరాయునిపుత్రులు
ధీశాలురుసమరరంగదృఢశౌర్యగుణా

కేశులు వెంకటపతిథా
త్రీశుఁడు శ్రీరంగపతియు హెచ్చిరిమహిమన్.

వ. అంతు.

మ. ఫాలాక్షుండెదిరించినన్ రణములోఁ బార్థుండు పైనెత్తినన్
శైలంబుల్విదళించు వేలుపుమహాసంరంభియై వచ్చినన్
లీలన్వారిని లెక్కసేయక విభాళించున్ భుజాసత్వశౌ
ర్యాలంకారుఁడు వీర వేంకటపతిక్ష్మాధీశుఁ డెన్నన్దగున్.

క. బాలామన్మథుఁడుకృపా
శీలుఁడు గోపాలచరణసేవానిష్ఠా
లోలుఁడు శాత్రవగర్వవి
భాలుఁడు వత్సవయరంగపతిరాజు భళీ.

గీ. పరిభవహించిన కేశవరాయధరణి
పతికి సుతుఁడైన వెంకటపతినృపాల
రత్నమునకుజనించె శ్రీరమణరాజు
కలశపాథోనిధికిసుధాకరుఁడువోలె.

ఉ. రూపునమన్మథుండు బలరూఢినిభీముఁడు బాహువిక్రమా
టోపమునంగిరీటియు బటుప్రతిభన్ సురమంత్రియున్నదా
యీపృథివీశుతోడసములింతయు సత్యమటంచుఁబండితుల్
భూపతులెన్నఁగారమణభూవరుఁడున్నతిగాంచె నెంతయున్.

క. కేశవరాయనిసోదరుఁ
డైశాశ్వతధర్మవర్తియగునరసధరి

త్రిశాగ్రిగణ్యనకుఁబ్రి
జ్ఞాశాలురుబుట్టిరాత్మజన్ములుధన్యుల్.

క. ధీరుఁడగు నరసరాజును
వీరజనాగ్రిసరుండు వెంకటపతిధా
త్రీరమణుండునుదృఢదో
స్సారుఁడుసూరనరపతియుసౌభ్రాత్రనిధుల్.

మ. మధువిద్వేషిలసత్పదాంబురుహాయుగ్మధ్యానశుద్ధాత్ముఁడం
బుధిగంభీరుఁడుకుంభినీశ్వరసభాపూజ్యుండురాకాసుధా
నిధిశోభానిభకీర్తిధర్మగుణకౌంతేయాగ్రజుఁడర్కజా
భ్యధికోదారుఁడువత్సవాయ నరసింహాధీశుఁడెన్నందగున్.

సీ. శ్రీపుట్టకొండలక్ష్మీనరసింహుల దేవ
 ళంబుసుధానులిప్తంబుజేసెఁ
దగవెంకటేశ్వరోత్సవవిగ్రహంబులు
 నెమ్మినృసింహుసన్నిధినమర్చెఁ
దిరుపతిమొదలైన దివ్యస్థలంబుల
 నెలకొన్న [illegible]మూర్తులభజించెఁ
బ్రతివాసరంబునదప్పకనారసింహా సం
 దర్శనవ్రతముసద్భక్తిసలిపె
వైష్ణవుల బోచెఫలవృత్తివనమునిల్పె
బ్రజలరక్షించెగీర్తిచేఁబడిసాలించె
వత్సవయ నరసక్షితీశ్వరసుతుండు
వేంకటపతిక్ష్మాభర్తవిమతహర్త.

గీ. అతనితమ్ముఁడుసకలగుణాభిరాము
డగుచుగురుభక్తిభూషణుండగుచు సత్య
వచనధర్మజుఁడగుచుభూవరులువొగడఁ
బరిభవహింం చెనుసూరపరాజుభువిని.

వ. అందు.

గీ. భాగ్యనిధియైన వెంకటపతినృపాలు
నందనులుతిమ్మరాజును నరసరాజు
బుణ్యుడగుతిరుపతిరాజు బుచ్చిరాజు
తాతరివంతులువరిబలిరి సత్యనిధులు.

ఉ. తమ్మనృపాలశేఖరుఁడు ధార్మికుఁడై నిజబంధుకోటికిన్
సమ్మతుఁడైమహీదివిజసంఘముపాలిఁటికల్పభూజమై
సమ్మదవృత్తితోడఁగవిచంద్రులకున్ బహుమానమొప్పమా
న్యమ్ములొసంగుగోరినపదార్థములిచ్చుమహాద్భుతంబుగన్.

గీ. చెలగిమదహస్తితోఁబోరిగెలువఁజాలు
జిదసుఁగాఁజాలు సింగంపుకొదమనైన
మించికవ్వడినైనసాధించఁజాలు
నరసభూపాలుమహిమ నెన్నంగఁదరమె.

క. వినయము నెరపునువిద్వ
జ్జనములఁగనుఁగొన్నచోట శత్రులచోటన్
ఘనవిక్రమంబు నెరపును
తనయుఁడుతిరుపతినృపాలచంద్రుఁడు భళిరే.

క. అనృతంబులాడఁడెన్నఁడు
మానసునహరిపాదభక్తి మఱువడుదాపం
బును శౌర్యముగలధన్యుఁడు
ఘనుఁడనఁగాబుచ్చిరాజుకడుసత్కీర్తిన్.

సీ. నలినపత్రవిశాల నయనుండు వెంకట
పతిరాజు సజ్జనపక్షపాతి
కోపంబెఱుంగని గుణశోభితుండు ల
క్ష్మీపతిరాజుదిలీపసముఁడు
శరదిందుకాంతిసుందరదరహాసుండు
సరసుండు నరసింహధరణిభర్త
కామినీహృదయాభిరామమూర్తి సుధైర్య
హేమాద్రివెంకట రామశౌరి
ప్రతిభకలవత్సవయతిమ్మరాజమణికి
సుతులు నలుగురుపుట్టిరి సుజనహితులు
వసుమతీసురవిశ్రాణ వర్ధమాన
విభవదీర్ఘాయురున్నతుల్విమలమతులు.

గీ. నందనులుసంభవించిరినరసరాజ
కుంజరునకుమహాత్ములు కుశలనిధులు
కీర్తివంతుడు వెంకటకృష్ణరాజు
రాజమాన్యుండుబలభద్రరాజమౌళి.

గీ. వత్సవయగోపినాథభూవల్లభునకు
కుమారుఁడై కీర్తిగన్నకస్తూరిరంగ

శౌరికిఁపుత్త్రుఁడుదయించెసకలభోగ
నవ్యసురరాజు శ్రీజగన్నాథరాజు.

సీ. వైరిభూపాలకవదనాంబుజములకు
జంద్రిక యేమానవేంద్రుకీర్తి
పరిపంథిగంధసింధురములకేరాజు
భేరీరవంబుసింహారవంబు
విమతాధిపతి సైన్యవిపినంబునకుదన
జ్వాలలేఘనతీవ్రసాయకములు
దర్పితాహితమేఘతతికి జంఝూనిల
వేగమేనరనాథు విజయధాటి
యతఁడునుతికెక్కెసుగుణరత్నౌఘపేటి
విత్త సంతర్పితాశేష విబుధకోటి
ధర్మసంపద నతని కతండెసాటి
నీతిపరిపాటి శ్రీజగ్గనృపకిరీటి.

సీ. పాలతోఁజలివెల్గురాలతో నలఁగు
ఱాలతో మల్లియపూలతోడ
హారులతో ముత్తెంపు సరులతో నమరుల
తరులతో వెలిదమ్మివిరులతో
జరముతో శరదంబుధరముతో వేల్పుటో
గిరముతోఁ గ్రొత్త కప్పురముతోడ
హారునితోనిండు చందురునితో దుగ్ధసా
గరునితో మేచకాంబరునితోడఁ

కలహ మొనరించి విదళించి ఘనతగాంచి
జగతి విహరించు నేరాజు సాంద్రకీర్తి
యతఁడు నుతికెక్కె వత్సవాయాన్వయాబ్ధి
చంద్రుఁడైన జగన్నాథ జనవిభుండు.

సీ. సిరిగల పెద్దాడపురిని వేంకట నాథు
దేవాదిదేవు బ్రతిష్ఠఁ జేసెఁ
తిరుపతి చేయించి తిరునాళ్లగావించి
స్వామికి సంతతోత్సవ మొనర్చి
స్మార్త వైష్ణవ పక్షసమబుద్ధి దీపించి
రమణుతో నగ్రహారంబు లిచ్చి
వల్మీకి గిరియందు వరఫలభూజ భా
సురవనంబు రచించి హరికొసంగె
నన్నసత్రంబు వెట్టె నభ్యాగతులకు
నిధి తటాకాదిధర్మముల్ నిలిపె ధరణి
రాజమాత్రుండె కస్తూరి రంగశౌరి
నందనుండైన శ్రీజగన్నాథరాజు.

ఉ. హేమనగేంద్ర ధీరుడగు నేనుగలక్ష్మణసత్కవీంద్రుఁడు
ద్దామసుధామయోక్తి వితతంబగునట్లురచించినట్టి తు
ల్యామహిమ ప్రబంధముగుణాఢ్యులు మెచ్చ బరిగ్రహించె బ్ర
జ్ఞామహితుండు జగ్గనృపచంద్రుఁడు శాశ్వతకీర్తి సంధిలన్.

గీ. ధన్యుడైన జగన్నాథ ధరణిపతికి
గుణసముద్రుండు తిరుమలకొండరాజు

తనయుఁ డుదయించె ననమానదానఘనుఁడు
భరతుఁడుఁబోలె రక్షించె, బ్రజల నెల్ల

సీ. హరిహర గురుమహీసుర భక్తినిపుణుఁడై
ధార్మికశ్రేష్ఠుఁడై తనరుమేటి
బాంధవాశ్రిత భృత్యపాల నాసక్తుఁడై
వాత్సల్యశాలియై వఱలు ఘనుఁడు
సత్యవాక్యప్రతిష్ఠాపనాచార్యుఁడై
నీతిప్రవీణుఁడై నెగడుజాణ
ధనధాన్యమణి వస్త్ర ధాత్రీప్రదాతయై
విలసితకీర్తియై వెలయు ప్రోడ
కపటవిద్వేష పరజన గర్హణాది
కలుషబహుదూరవర్తియై మెలఁగుసుకృతి
వత్సవయ జగ్గరాజేంద్రుని వరసుతుండు
గుణసముద్రుండు తిరుమల కొండరాజు.

గీ. పుణ్యుఁడగు తిరుమలకొండభూవరునకు
లక్ష్మమాంబకు గలిగిరి లలితమతులు
సుతులు వితరణగుణ వినిర్జితసురద్రు
లధిక ధైర్యాద్రులు నరేంద్రులమితరుచుల.

సీ. రతిరాజసుందరుం డతిశూరుఁడానత
క్షితిభర్త వెంకటపతి విభుండు
శ్రీజానకీనాథ పూజామహోత్సవ
భ్రాజమానుఁడు జగ్గరాజ వరాళి

వైరిశైలబలారి వారిజాసనతుల్య
సూరిపోషకుఁడు కస్తూరి నృపతి
యిందిరావారణ శరచ్చంద్రికాసిత కీర్తి
పొందు శ్రీరామచంద్రనృపుఁడు
భద్రదాతృత్వవిజిత సముద్రదేవ
తాద్రుమ సుధాకరుఁడు బలభద్రశౌరి
యవని పాలించు విష్ణు పంచాయుధంబు
లనఁగ వెలసిరి వత్సవాయాన్వయమున.

క. అందగ్రజునకు శ్రీగో
విందకృపాపాత్రునకును వెంకటపతికిన్
నందనుఁడు తమ్మిరాజపు
రందరుఁ డుదయించె విబుధగతుకుఁడగుచున్.

మ. మితభాషిత్వము ధైర్యసంపదయు గాంభీర్యంబు నౌదా [ర్యము
జతురత్వంబును ధర్మశీలతయు సౌజన్యంబు జన్యక్షమా
గతమస్వాధ్యవిరోధిసంహరణజాగ్రత్బాహువిక్రాంతియున్
మతివైశద్యముతమ్మిరాజమణికిన్ నైజంబులెల్లప్పుడున్.

సీ. కీర్తిపుసేయించె బాంధవాశ్రితులఁ బోచె
మాన్యఫలములొసంగె బ్రాహ్మణుల కెల్ల
జగపతినృపాలకృప గాంచిజనులమనిచె
వత్సవయ తమ్మిరాజు పావనుఁడుభళిరె.

ఆతమ్మిరాజునకు వి
ఖ్యాతపతివ్రతకుఁ జంద్రమాంబకు భాగ్యో
పేతుఁడు వెంకటపతిధా
త్రీతలపతి సుతుఁడుపుట్టెఁ దేజంబెసఁగన్.

. శ్రీయుతుఁడై యారోగ్యచి
రాయుష్యల పుత్రశాలియై వితరణ రా
ధేయుఁడు వెంకటపతినర
నాయకుఁడభివృద్ధిఁజెందు నరహరికరుణన్.

గీ. దశరథసుతాగ్రగణ్యుఁడౌ దనుజవైరి
చందమున గోపినాథభూజానిసుతుల
కగ్రజుఁడునయిమహిమచేనమరుజగ్గ
రాజుసంతతి వర్ణింతురమ్యఫణితి.

గీ. చంద్రసముఁడైన జగ్గరాజేంద్రు సుతులు
కృష్ణనృపుఁడును గోపధాత్రీశ్వరుండు
జ్ఞాననిధి వెంకటపతియు సమరరంగ
వీరుఁడాచార్యరాజును వెలసిరందు.

సీ. తనఖడ్గఫణిరాజు దర్పాంధశాత్రవ
ప్రాణానిలాహారపరతఁ జెందఁ
దననామమంత్ర ముద్ధతవైరిభేతాళ
పతుల సాధ్వసపలాయితులఁ జేయఁ
దనభేరికా ధణంధణ నినాదంబు మ
త్తారిదంతులకు సింహారవముగఁ

దనపత్రితాపాగ్ని దుర్దాంతవిద్వేషిభూ
వరులకు శలభ భావముఘటింపఁ
రాయవేశ్యా భుజంగ సంగ్రామవిజయ
రాజమార్తాండ గడిదుర్గ రాయబిరుద
రాజితుఁడు వత్సవయ జగ్గరాజ సుతుఁడు
ప్రజలఁబాలించెఁ గృష్ణభూపాలమౌళి.

ఉ. కొండెములాలకింపఁడు ప్రకోపము సేయఁడు విప్రకోటిపై
బండితమిత్త్రబంధుజన పక్షము మానఁడు యుద్ధకేళిలోఁ
జండవిరోధి యోధభుజశక్తి గణింపఁడు రాజలోకమా
ర్తాండుడువత్సవాయకులధన్యుఁడుకృష్ణనృపాలుఁడెన్నఁగాన్.

చ. నిటలతటాక్షిచేత మరునింబరిమార్చిన శూలహస్తుఁడున్
బటుగిరిభేదియౌ భిదురపాణియుఁదారకదానవుంబరి
స్ఫుటధృతిగెల్చినట్టిశిఖిసూతియుఁ గయ్యము సేయవచ్చినన్
గుటిలవిదారి జగ్గనృపుగోపనృపాలుని గెల్వనేర్తురే.

వ. అతని సోదరుండు.

ఉ. శ్రీపతిభక్తిచేతఁ గులశేఖరుఁడైన ఘనుండు చిత్తవి
క్షేపము లేనిబోధనుఁడు శ్రీకర దేశిక విష్ణుపాదసే
వాపరిశుద్ధవిగ్రహుఁడు వైష్ణవలాంఛన పంచసంస్క్రియో
ద్దీపితమూర్తి వెంకటపతిప్రభురత్నము ముక్తుఁడేకదా.

క. గంగాస్నాన పవిత్రుఁడు
సంగరవిజయుండు బంధుసమ్మతుఁడనఘుం

డంగజ గురుభక్తుఁడు స
త్సంగకుఁ డార్యరాజు సరసుఁడు భళిరే.

వ. అందు.

గీ. భాగ్యసిధియగు గోపభూపాలకునకు
సంభవించిరి నరసన్న జగ్గరాజు
గృష్ణఘనుఁడును వెంకటక్షితివిభుండు
శాంతులునుపుత్రులత్యంత సదయమతులు.

గీ. శరణుజొచ్చిన దీనులఁగరుణఁజూచి
దొరలఁ గావించుసుహిమచే నరసరాజు
బంధుజనములయెడఁబక్షపాతియగుచుఁ
దగ్గులేకుండ బోషించె జగ్గరాజు.

మ. శరకోదండ భుశుండితోమర గదాచక్రాంకుశప్రాసము
ద్గరముఖ్యాయుధయుద్ధకౌశలకళాధౌరేయుఁడై క్రీడితో
సరిసేయందగుప్రోడయెనరపతి సత్యప్రభావాఢ్యుఁడై
సరసుండై విహరించె వత్సవయకృష్ణక్షోణినాథుండిలన్

గీ. అతనితమ్ముఁడు శాంతుఁడత్యంతసుకృతి
బొంకుజంకుఁగళంకును బొందఁడెప్పుడు
వెంకటనృపాలుఁడధికుఁడై వెలసె నతని
సాటియగువారుగలరె యిజ్జగతియందు.

గీ. గోపరాజవరాళి కొమరులలోవంశ
కరుఁడుకృష్ణరాజుగనియె సుతులఁ

గూ్రరరిపు విభాలుగోపన్నృపాలుని
రాజమాన్య సింగరాజ మణిని.

గీ. వత్సవాయ కృష్ణవసుమతీశ్వరు పెద్ద
కొమరుఁడైన యట్టిగోపరాజు
బుద్ధిమంతుఁడార్యపోషకుండు గృహస్థు
డనుచు జనులువొగడ ఘనతఁబూనె.

ఉత్సాహవృత్తము.

హృత్సరోరుహంబునందభీష్టదైవ మైన శ్రీ
వత్సలాంఛనున్భజించు వర్ణనీయశూరుఁడై
మత్సరింపుచున్నదుష్ట మతుల నిగ్రహించు శ్రీ
వత్సవాయ సింగరాజవర్యుఁ డార్యులెన్నఁగాన్

సీ. వైష్ణవాచార పావనునకు వెంకట
పతికిజనించె నూర్జితుఁడు సుతుఁడు
జగ్గరాజసురేంద్రసముఁడుభోగసమృద్ధి
బుద్ధుప్రసిద్ధు చేజోగిరాజు
హరికృపచేతనాధరణీశ్వరునకువెం
కటపతి భూవరాగ్రణిజనించె
నాశ్రితజన వాంఛితార్థప్రదానసా
మగ్రివినిర్జితామరమహీంజ
దానవైభవుఁడైన యమ్మానవేంద్ర
పుంగవునకుఁ గుమారుఁడు పుట్టెజగ్గ

రాజు తమతాత పేరుచేఁ బ్రబలెసకల
భాగ్యసంపన్నుఁడై రాజయోగ్యుఁడగుచు.

వ. అనంతరంబ కృష్ణధరిత్రీకాంతుని సంతతి క్రమం బభివర్ణించెద.

గీ. వత్సవయ గోపినాథ భూవల్లభునకుఁ
బౌత్రమణియగు కృష్ణభూపాల మౌళి
కృష్ణదేవుండు భోజపుత్రిని వరించు
భాతి గుణవతి రంగమాంబను వరించె.

శా. ఆరంగ్రమ్మకుఁ గృష్ణభూపతికి విఖ్యాతప్రదాతృత్వమం
దారంబుల్ సుతులుద్భవించిరి జగన్నాధక్షమాభర్తయున్
ధీరోద్ధారుఁడు గోపరాజమణియున్ విస్ఫారగంభీరతా
క్షీరాంభోనిధియప్పలక్షితిపుఁడున్ శ్రీమత్ప్రభావోన్నతుల్.

వ. అందు.

మ. సమయంబించుక మించనీయ కిలఁబర్జన్యుండువర్షించె భూ
రమణీరత్నము సస్యసంపదలచే రాణించె వర్ణాశ్రమో
త్తమధర్మాన్వితులైరిలోకులు నితాంతంబుజ్జగన్నాధ భూ
రమణాగ్రేసరుఁడాదిరాజసముడై రాజ్యంబుఁ బాలింపగాన్.

ఉ. క్రోధము లోభమున్నమము క్రూరజనంబుల పాలుజేసి స
ద్బోధము సత్యమున్నమము భూతదయావినయార్జవంబులున్
మాధవపాద పంకజ సమంచితభక్తియు యుక్తియున్ జగ
న్నాధనృపాలునందు నలినప్రభవుండుసృజించె[illegible]

గీ. అమ్మహారాజు సోదరుండనఘమూర్తి
సత్యవాక్య హరిశ్చంద్ర చక్రవర్తి
భవ్యగుణశాలి గోపభూపాల మౌళి
ప్రజల రక్షించె నూర్జిత ప్రభ వహించె.

ఉ. అర్థుల కున్నదంబొసఁగు నప్పుడు కర్ణునిలీలఁ జూచుఁ బ్ర
త్యర్థుల సంహరించు సమయంబునఁ బార్థుని రీతిఁ బూనుస
త్యార్థయుతంబుగాఁ బలుకునప్పుడ ధర్మజు భాతిఁ దాల్చు న
ర్వార్థవిదుండు గోపవసుధాధిపుఁ డద్భుతహాముఁ డెన్నగాన్.

ఉ. నారదురీతి శంతనునినందను కైవడి యంబరీషుగో
త్రారమణేంద్రుపోలికఁ బురందరుపుత్రునిభంగి మాధవ
స్ఫారపదారవిందయుగ సంతతభక్తిఁ గసార్ద్రమానసాం
భోరుహుఁడై నగోపనృపపుంగవుఁ డెన్నఁగ పార్థుడిమ్మహిన్

సీ. వల్మీక పర్వతేశ్వరరమానరసింహ
నిత్యోత్సవక్రియానిపుణభక్తి
బరవస్తు గోవింద భాగవతాచార్య
పరమపావన పాదపద్మసేవ
స్నానసంధ్యానమస్కారదివ్యాష్టాక్ష
రీమంత్రజపమహోద్దామనిష్ఠ
వాసుదేవానంత వరదనారాయణ
కృష్ణాది నామసత్కీర్తనంబు
భాగవత మాధవస్తోత్ర పఠననియతి
మొదలుగాఁగల ధర్మసంపదల హెచ్చి

పుణ్య స్వరూపుఁడో కృష్ణనృపతి
సుఁడగు వత్సవయ గోపధరణివిభుఁడు.
డు రాయప్రభుని తిమ్మనృపేంద్రుఁడుధర్మరీతికిన్
విస్ఫీతికిఁ గుణవిభూతికి ఖ్యాతికి సంతసించి స
పురస్సరంబుగ నితాంతముమన్ననచేసి మెచ్చఁగా
వ మొందెనూరిజనగణ్యుఁడుగోపనృపాలుడెంతయున్.
౩. గోపనృపతి తమ్ముఁడు
సుశీలుండు రాజపూజ్యుఁడు కరుణా
రుఁడు మధురగానక
ంధర్వేంద్రు డప్పల ప్రభువరుదున్.
సుబాహుఁ డబ్జాయతలోచనుం
డాకార కందర్పుఁడనఘమూర్తి
,తసాహిత్య సరసవిద్యాశాలి
రణరంగ విజయుండు ప్రణుతకీర్తి
పాల పదభక్తి కుశలుండుసాహస
విక్రమార్కుఁడు సుకవిప్రియుండు
,దహాసములారవిందుండు శరణాగ
త త్రాణనిపుణుండు ధార్మికుండు
జమాతృప్రిండై ధనధాన్యరత్నవసన
సనంతోషితాశేషధరణిసురుఁడు
సవయ కృష్ణభూపాలవరసుతుండు
ణ్యగుణహారి యప్పలరాజశౌరి.

వ. అప్పలరాజకుంజరునకుఁ గృష్ణభూపాలుఁడును రంగనరపుంగవుండును, రాజగోపాలభూపతియును, సూరపరాజును బ్రభవించిరందు.

ఉ. వైష్ణవసత్కథాశ్రవణవర్ధిత పుణ్యవిశాలుఁడైన శ్రీ
కృష్ణనృపాలుకీర్తి శరహీరతుషారపటీర చంద్రికా
జిష్ణుమతంగజాశ్వశశిశేఖర లేఖమహీజరాజవ
ర్ధిష్ణురుచిప్రహారముల ధీగొని గెల్చి నిజాచ్ఛసుచ్ఛవిన్.

క. బంగారు కొండయైనను
సంగున లోభంబులేక సత్కవులకహో
రంగద్వితరణ కర్ణుఁడు
రంగనృపాలుండు సుగుణ రత్నాబ్ధిగదా.

శా. చంచత్కీర్తిరమావిశాలుఁడు జయేచ్ఛన్ రాజగోపాలుఁడ
భ్యంచచ్చంచలమండలాగ్రవిహృతిన్ జన్యంబులో వైరులన్
జించున్ ద్రుంచుంవధించునొంచుశిరముల్ భేదించుమర్దించుదూ
లించుఁ ద్రుళ్ళణగించుమించుగవిభాళించున్విచిత్రంబుగాఁ.

గీ. కరుణయెక్కుడు సద్వివేకంబుఘనము
న్యాయమతి హెచ్చు శాంతిగుణంబు తఱుచు
చండవిక్రమవిభవంబు కొండపొడవు
రాజగోపాలధారుణీరమణమణికి.

క. సూరనృపాలుఁడు సురగిరి
ధీరుఁడు శ్రీనారసింహ దేవునివలన

నాకారుణ్యమునకుఁ బాత్రుం
డై రాజత్కీర్తిశాలియై వర్తించెన్.

వ. ఇది యప్పలరాజు సంతానక్రమం బిటమీఁద సత నికగ్రజుండును, జోషితాగ్రజుండునగు. శ్రీగోపభూపాలశ్రేష్ఠుని సంతతిప్రకారం బభివర్ణించెద.

గీ. వత్సవయకృష్ణధారుణీశ్వరుని పుత్రిఁ
డైన శ్రీగోపాలనృపుని యర్ధాంగలక్ష్మి
యుభయకులకీర్తి సంధాయిశుభచరిత్రి
రమ్యగుణరత్ననికురుంబ రాజమాంబ.

ఉత్సాహవృత్తము.

భానుసముఁడు దంతులూరి పద్మనాభమౌళికిన్
దానధర్మ ముఖ్యగుణకదంబ లచ్చమాంబకున్
భూనుతైక పుణ్యమూర్తి పుత్రియై జనించె హృ
ద్యానవద్యకీర్తి రాజమాంబలక్ష్మికైవడిన్.

క. శాంతిమతి రాజమాంబా
కాంతామణి సాటివచ్చుఁ గంజాక్షుని సీ
మంతిని కజునింతికి దమ
యంతికి గంగాసవంతి కతిశయమహిమన్.

శా. ఆరాజమ్మకు గోపభూపతికి ఖడ్గాటోపనిర్వాపిత
క్రూరారివ్రతతుల్ జనించిరిసుతుల్ గోపాలకృష్ణప్రభుం

డాయూథస్ఫుటకీర్తివైభవుఁడుసింహాద్రికృష్ణమాభర్తయుఙ్
శ్రీరామారమణీయమూర్తులుబుధక్షేమంకరప్రాభవుల్.

వ. అందు.

సీ. తనమనోహరమూర్తి తనవినిర్మలకీర్తి
మకరాంకహరిణాంకమహిమఁగెలువ
దనరసోక్తిసమృద్ధితనసూక్ష్మతరబుద్ధి
భోగీశవాగీశభూతిదెగడ
దనవిత్తవిక్రమవ్యక్తి తనధీరతాశక్తి
హరిరాజగిరిరాజగరిమమాన్పఁ
దనవిఖ్యాతితనమహాద్యుతిరీతి
ధననాథదినరాథఘనతమీఱఁ
గల్పతరుకామధుగ్ధనుకలశజలధి
కర్ణఘనఘనవితరణగణ్యుఁడగుచుఁ
బ్రబలె శ్రీవత్సవాయ గోపరాజసుతుఁడు
జిష్ణువిభవుండు గోపాలకృష్ణవిభుఁడు.

మ. గుణరత్నాకరువత్సవాయకులజుఙ్ గోపాలకృష్ణప్రభున్
రణసన్నద్ధసముద్ధతాహితచమూనాథావరోధాంగనా
మణితాటంకభయంకరస్ఫురణశుంభద్రూక్షకౌక్షేయకున్
బ్రణుతింతున్నరదభ్రశుభ్రకరభ్రాజద్యశోభిభ్రమున్.

మ.అతిధైర్యాన్వితచిత్తుఁడై వివిధవిద్యానాట్యరంగస్థలా
~~[illegible]~~ంచలుఁడై కృపాజలధియైయుండుప్రసన్నాస్యుఁడై

కృతపార్థప్రతిభాన్ బ్రతాపనిధియై గోపాలకృష్ణక్ష్మా
పతికంఠీరవుఁడాదరించి ప్రజలన్పాలించె ధర్మస్థితిన్.

సీ. తనునాశ్రయించిన ధరణీపరుల
కభిమతార్థములిచ్చి యాదరించుఁ
దనగృహంబునకువచ్చిన బాంధవులను స
త్కారంబుగావించిగారవించుఁ
దనపద్యములుపఠించిన వంధిమాగధ
జనులకుఁ గోరినధనమునొసఁగుఁ
దనతో నెదిర్చిన ధారుణీనాథుల
ప్రాణముల్ ఖడ్గంబు పాలుసేయు
దనమనఃపద్మమిందిరాధవమిళింద
విహరణస్థానమొనరించు విభవమమర
నెంతగుణవంతుఁడనిబుధు లెన్నఁబ్రబలె
జిష్ణువిభవుండు గోపాలకృష్ణవిభుఁడు.

క. గోపాలకృష్ణనామక
భూపాగ్రణిసోదరుండు పొగడికఁగాంచెన్
శ్రీపూర్ణుఁడు సింహాద్రిమ
హీపతిసత్యాభిరతుఁడు కృష్ణుఁడనంగన్.

సీ. నిజవంశదుగ్ధాంబునిధికి వృద్ధిఘటించి
బంధుచకోరపాళిఁబోషించి
యాశ్రితకైరవవ్రజంబుగావించి
దుష్టమానవతమస్తోమ మడఁచి

విమతపంకజవికాసము డిందుగాఁజేసి
నతజనదైన్యసంతాపముడిపి
సకలజనానురంజనము సంపాదించి
యతులితసుప్రసన్నతవహించి
దిక్తటంబులఁ గీర్తిచంద్రికలు నెరపి
ప్రతిభగాంచె సింహాద్రిరాజచంద్రుఁ
డక్షయఖ్యాతిగుణరీతి నతిశయించె
నిష్కళంక స్వరూపతనివ్వటిల్ల.

మ. శ్రితభూదేవవనీవసంతునకు నారీరత్ననేత్రప్రియా
ద్భుతసౌందర్యకళావసంతునకు సంపూర్ణప్రతాపార్క మ
ర్దితవిద్వేషిమందాంధకారతతికిన్ శ్రీరమ్యసింహాద్రిభూ
పతికిన్ శూరతచేతసాటిగలరె భావింపభూమండలిన్.

శా. భూమీశస్తుతశౌర్యధైర్యసుషమాభోగంబులందున్ గుహా
సీమావాసపవిత్రతక్షయముని స్త్రీయోగముల్ మానినన్
క్షేమంబొప్పఁగ సాటిసేయఁదగునీసింహాద్రిరాజేంద్రులన్
శ్రీమద్వత్సవయాన్వయోత్తమునితో సింహాద్రిరాజేంద్రుతోన్.

సీ. శ్రీధనంజయగోత్రపాథోధిరాకా సు
ధాకరుండా శ్రితశ్రీకరుఁడు
రణరంగసంగతారాతిజీమూతప్ర
భంజనుండు; జనానురంజనుండు
నృగభగీరథరంతిసగరశంతనుసము
ప్రాభవుండు సురేంద్రవైభవుండు

ధీరతామహిమావధీరితస్వర్ణాద్రి
మందరుండు మనోజసుందరుండు
దంతులూరి జగన్నాథధరణివిభుఁడు
తండ్రిగా లచ్చమాంబిక తల్లిగాఁగ
సంభవించెను సద్గుణజన్మభూమి
జానకీదేవిశ్రీదేవి సాటియగుచు.

గీ. అట్టిశ్రీజానకీదేవి నధికసాధ్వి
బరిణయంబయ్యె సింహాద్రిధరణిభర్త
మాధవస్వామి జగదేకమాన్యమైన
యంబునిధికన్య నుద్వాహమైనరీతి.

సీ. పరమపాతివ్రత్య భవ్యచరిత్రచే
ననసూయ కెనవచ్చు ననఁగవచ్చు
సజ్జనస్తవనీయసౌభాగ్యమహిమచే
నదితికన్యకుసాటి యనఁగవచ్చు
ఘనదయాదాక్షిణ్యగౌరవయుక్తిచే
నలసుమిత్రకుసాటియనఁగవచ్చు
సంపూర్ణసుస్థిరసంపత్సమృద్ధిచే
నాదిలక్ష్మికిసాటి యనఁగవచ్చు
ననుచుఁదనయందుఁగల్గుగుణాతిశయము
బాంధవులుమెచ్చి పొగడంగఁ బ్రభవహించె
వత్సవాయ సింహాద్రిభూవరునిరాణి
జానకీదేవి ధర్మవాసనలతీవి.

మ. క్షితిదేవీసదృశక్షమాసతియగా శ్రీజానకీసాధ్వికిన్
శ్రితసంరక్షణదక్షదాననిధికిన్ సింహాద్రిభూభర్తకున్
మతిమంతుల్సుతులుద్భవించిరి జగన్మాన్యుండు గోపక్షమా
పతిసుత్రాముఁడు పుణ్యశాలి చినగోపక్షోణిభృన్మౌళియున్.

మ. చినగోపక్షితిపాలశేఖరుఁడు సౌశీల్యంబునన్బెద్దయై
జననంబాదిగఁ బ్రత్యహంబునుకృతాంచద్వృత్తి నూర్జింపుచున్
దనుజారాతిపదాంబుజంబులను సంధానంబుగావింపుచున్
జననేత్రప్రియదర్శనుండగుచు శశ్వత్కీర్తిగాంచెన్భువిన్.

క. చినగోపనృపునిదర్శిం
చినమానవులెల్లపూర్ణశీతాంశునిజా
చినచందంబునఁగను హె
చ్చినసంతోషాతిశయముఁ జెందుదు రెలమిన్.

గీ. వత్సవయగోపధారుణీశ్వరునిపుత్రుఁ
డైనసింహాద్రినృపునిభాగ్యంబువలన
విష్ణుదేవాంశమసంభవించినట్టి
గోపవిభునినుతింతు వాగ్గుంభతతుల.

శా. శాంతస్వాంతు దిగంతదంతిరదభాస్వత్కీర్తి విద్వేషితా
శాంతున్మిత్రవనీవసంతు రణరంగాత్యంతవిక్రాంతు వి
భ్రాంతారాతితమఃప్రమాపణకనద్భాసంతు గోపక్షమా
కాంతున్వత్సవయాన్వయాబ్ధిరజనీకాంతున్నుతింతున్ధృతిన్

శా. క్షీరాబ్ధిన్విలసిల్లుచందమున లక్ష్మీదేవి చన్దోయిపై
[illegible]హారించురీతి రవిబింబాంతస్థితుండైన య

ట్లా రాజీవవిలోచనుఁడు సతతోద్యల్లీలఁ గ్రీడించు నా
శ్రీరమ్యంబగు గోపభూవరుమహాచిత్తారవిందంబునన్
చ. చదివిన బ్రహ్మచారులకు సత్కులసంభవులైనవారికిన్
హృదయము సంతసిల్లఁగ ననేకులకున్బహువిత్తమిచ్చి స
ద్వ్రతముగా వివాహములు విప్రజనప్రియుఁడాచరింపుచున్
సదయుఁడు కీర్తిఁగాంచె నృపచంద్రుఁడు గోపనృపాలుఁ డున్నతిన్.
సీ. శ్రీమహావరవస్తు రామానుజాచార్య
గురుభక్తినిపుణుఁడే ధరణివిభుఁడు
బహుపురాణశ్రేష్ఠ భాగవతగ్రంథ
పరమార్థవేది యే భాగ్యశాలి
ప్రతివాసరాగత బ్రహ్మవిద్వజ్జనా
భిమతప్రదాత యే విమలకీర్తి
కమనీయ గుణభవ్య కావ్యనాటకపరి
జ్ఞానప్రవీణుఁడే దానఘనుఁడు
శ్రీరామకృష్ణదేవపాదారవింద
సంతతధ్యానరససుధాస్వాదమోద
మానమానసుఁడధిరాజమాన్యుఁడతఁడు
రాజమాత్రుఁడె శ్రీగోపరాజ మౌళి.
సీ. తనమహౌదార్యంబు దనమహాధైర్యంబు
కరణి జీమూతరాఘవ మొనర్ప
దనవినిర్మల కీర్తి తనవిక్రమస్ఫూర్తి
పగిది బద్మాహితో పమహసింప

దనుష్షువిద్యాభూతి తనరూపనిఖ్యాతి
గతిం గమలోద్భవగరిమమీఱఁ
దనకార్ముకప్రౌఢి తనప్రతాపనిరూఢి
భాతిధనంజయు ప్రథిమఁబూన
ధరణినుతి కెక్కె నిజభుజాదండమండ
లాగ్రదర్శనచకితమత్తారినృపుఁడు
వత్సవాయ సింహాద్రి భూవర సుతుండు
ప్రణుత గుణశాలి గోపభూపాలమౌళి

సీ. శారద నీరద నారద పారద
హార దర స్ఫూర్తి నవఘళించి
శరదిందు శరకుంద శరబృందవర చంద
న హరిచందన కాంతిలహరిమీఱి
హరికాంత హరికుంత హరిదంత కరిదంత
విధుకాంత పృథుకాంత విభహసించి
పురవైరి ధరశీర్షగిరి దారివారి శౌరి
చరణ నిర్ఝరవారి సురుచిఁ గేరి
పాండు రాఖండ నిజకీర్తి మండలంబు
పుండరీకభవాండంబు నిండ మెఱయఁ
బ్రభవముగాంచె సింహాద్రి రాజసుతుఁడు
ప్రణుత గుణశాలి గోపభూపాలమౌళి.

సీ. ప్రతివత్సరంబు గోపాల దేవునకుఁగ
ళ్యాణంబు గావించు రాణమీఱ

ధరణిసురులకు భూదానంబు లొనరించుఁ
బ్రాచీన మాన్య భూఫలములిచ్చు
నధ్యాపకులఁదెచ్చి యనిశంబు వటువుల
వేదవిద్యాభ్యాస విదుల జేయు
నాఁకొనివచ్చిన యభ్యాగతుల కెల్ల
మిష్టమృష్టాన్నంబు లెపుడు నొసఁగు
నెంత పుణ్యాత్ముఁడనిలోకు లెన్నుకొనఁగఁ
గీ. సుకృతాతిశయములవార్త కెక్కె
వత్సవాయ సింహాద్రిభూవరుని సుతుఁడు
ప్రణుత గుణశాలి శ్రీగోపరాజమౌళి.

మ. వరతుల్యాఖ్యమహానదీతటమునన్ వల్మీకశైలంబునన్
నరసింహప్రభుమందిరంబు సరసన్ నానాఫలక్ష్మారుహో
త్కరరమ్యంబగు నారికేళవనమున్గల్పించె దైత్యారికిన్
సిరివర్ధిల్లఁ బుష్పవాటిరచియించెన్గోపరాజెన్నఁగన్.

మ. వరకాంద్రేగులపట్టణంబు సరసన్ వర్ణింపఁగా యోగ్యమై
పరమస్వచ్ఛజల ప్రపూరనిధియై పాంథప్రియోత్పాదియా
చెరువున్బావియు మావితోఁపున్బ్రతిష్ఠించెన్మహాధర్మత
త్పరశీలుండగుగోపభూరమణుఁడే తన్మాత్రుడే యెన్నఁగన్.

సీ. శ్రీనుతకీర్తి వైభవ విశిష్ట దుహిపరవస్తు వంశరా
మానుజదేశికేంద్ర కరుణాంజనసాధిత భావ

మానుజుటైగాగిరాణ్మతరహస్యనిధిన్వినుతింతుకృష్ణసే
వానిరతాత్ము వత్సవయవంశ వివర్ధను గోపభూవరున్.

చ. వరచతురంతయాన గజ వాజి శతాంగములాతపత్రచా
మరమణి కేతనోత్సవ సమంచిత కాంచరత్నభూషణాం
బరములు భోగభాగ్యమహిమంబులు గోపనృపాలమౌళిచే
సిరియునుబుట్టుకొండనరసింహులకున్ దొరకున్నహోన్నతిన్.

గీ. వార్తకెక్కిన శ్రీవత్సవాయ గోప
రాజశేఖరునకుఁ గూర్మిరాణియగుచు
నంస్తుతివహించె దాట్ల భాస్కరునిపుత్రి
ఖ్యాతి గుణరత్న నికురుంబ సీతమాంబ.

గీ. శ్రీకరలసద్గుణాలంబ సీతమాంబ
సాటియగు చారుసౌభాగ్య సద్గుణముల
హైమవతికి నరుంధతి కజునిసతికి
శౌరియువతికి జగతికిఁ జంద్రమతికి.

శా. సీతాసాధ్వియు గోపభూపతియు లక్ష్మీకృష్ణదేవాంఘ్రికం
జాతారాధన పుణ్యలబ్ధగుణభాస్వత్పుత్రపౌత్రాఢ్యులై
ఖ్యాతైశ్వర్యచిరాయురభ్యుదయసౌఖ్యారోగ్యసంపన్నులై
యాతారార్కసమృద్ధిగాంతురుప్రజల్ హాళింబ్రశంసింపగన్.

చ. గురుతరకీర్తి వత్సవయ గోపనృపాలుఁడు రాజమాన్యుఁడై
నానచిరాయురభ్యుదయ శాశ్వతపుత్రసమృద్ధిశాలియై

ద్విరదరథాశ్వరాజ్యబహువిత్తసమన్వితుండై కృతార్థుండై
వరవిజయాఢ్యుండై సిరుల వర్ధిలుగావుత శౌరిసత్కృపన్.

— షష్ఠ్యంతములు —

క. ఏతాదృశగుణరత్న
వ్రాతసరస్వతికి దానవైభవజితజీ
మూతరవి సూతసురభూ
జాతాద్భుతవితరణాతిశయవిశ్రుతికిన్.

క. చండాహితకాండతమః
ఖండనమార్తాండునకు జగత్పూర్ణయశో
మండల జితపాండురకర
కుండలిరాడ్కనకధర కోదండునకున్.

క. సంకులవిమతనృపాంతక
హుంకృతి శంకాకరాహవోద్భటభేరీ
భాంకృతికి బిరుదరాజభ
యంకర వరబిరుదనిరుప మాలంకృతికిన్.

క. అంగాంధ్ర చోళమాళవ
బంగాళకళింగవంగ పాంచాలసభా
రంగపటునటనకేళీ
రంగతసత్కీర్తి నర్తకీ జయధూర్జటికిన్.

క. శ్రీవత్సవాయ వంశసు
ధావారిధిసోమునకు బుధస్తుతచాప

ప్రావీణ్యారామునకు సం
భావితదోర్దండ చండబలభీమునకున్

క. వనజాక్షునకును స
జ్జనరక్షణ దక్షునకుద్విష త్కుంజరభం
జనవిక్రమహార్యక్షున
కనుపమపరభోగనిర్జరాధ్యక్షునకున్.

క. ప్రణుత ప్రతాపతరణికి
రణగర్వితవిమతభూవర ద్విరదమహా
సృణికిన్ జగదద్భుతవిత
రణచింతామణికి గోపరాజాగ్రణికిన్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధి యగునట్లుగా నారచియింపబూనిన రామవిలాసంబను ప్రబంధమునకుం గథాప్రారంభంబెట్టిదనిన.